تِلْكَ الرُّسُلُ فَضَّلْنَا بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ ۘ
مِّنْهُم مَّن كَلَّمَ اللَّهُ ۖ وَرَفَعَ بَعْضَهُمْ دَرَجَاتٍ ۚ
وَآتَيْنَا عِيسَى ابْنَ مَرْيَمَ الْبَيِّنَاتِ وَأَيَّدْنَاهُ بِرُوحِ
الْقُدُسِ ۗ وَلَوْ شَاءَ اللَّهُ مَا اقْتَتَلَ الَّذِينَ مِن بَعْدِهِم
مِّن بَعْدِ مَا جَاءَتْهُمُ الْبَيِّنَاتُ وَلَٰكِنِ اخْتَلَفُوا فَمِنْهُم مَّنْ
آمَنَ وَمِنْهُم مَّن كَفَرَ ۚ وَلَوْ شَاءَ اللَّهُ مَا اقْتَتَلُوا
وَلَٰكِنَّ اللَّهَ يَفْعَلُ مَا يُرِيدُ ﴿٢٥٣﴾

253. [(*)] ఆ సందేశహరులు! మేము వారిలో కొందరికి మరికొందరిపై ఆధిక్యత నిచ్చాము.[192] వారిలో కొందరితో అల్లాహ్ (నేరుగా) మాట్లాడాడు.[193] మరికొందరిని (గౌరవ నీయమైన) ఉన్నతస్థానాలకు ఎత్తాడు. మరియు మర్యమ్‌కుమారుడు 'ఈసా(ఏసు)కు మేము స్పష్టమైన సూచనలు ప్రసాదించి, అతనిని పరిశుద్ధాత్మ (జిబ్రీల్) సహాయంతో బలపరిచాము - మరియు అల్లాహ్ తలుచుకుంటే - ఈ ప్రవక్తల తరువాత వచ్చిన ప్రజలు వారికి స్పష్టమైన సూచనలు వచ్చిన తరువాత కూడా పరస్పరం కలహించుకునేవారు కాదు. కానీ, వారు పరస్పర విభేదాలకు లోనయ్యారు, కావున వారిలో కొందరు విశ్వాసులు అయ్యారు మరికొందరు సత్య తిరస్కారులు అయ్యారు. మరియు అల్లాహ్ తలుచుకుంటే వారు పరస్పరం కలహించుకునే వారు కాదు, కాని అల్లాహ్ తానుకోరిందే చేస్తాడు.[194]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَنفِقُوا مِمَّا رَزَقْنَاكُم مِّن
قَبْلِ أَن يَأْتِيَ يَوْمٌ لَّا بَيْعٌ فِيهِ وَلَا خُلَّةٌ وَلَا
شَفَاعَةٌ ۗ وَالْكَافِرُونَ هُمُ الظَّالِمُونَ ﴿٢٥٤﴾

254. ఓ విశ్వాసులారా! ఏ బేరం గానీ, స్నేహం గానీ, సిఫారసు గానీ పనికిరాని దినం రాకముందే,[195] మేము మీకు ప్రసాదించిన జీవనోపాధి నుండి (మా మార్గంలో) ఖర్చుపెట్టండి. మరియు సత్యతిరస్కారులు, వారే! దుర్మార్గులు.

---

192. చూడండి, **17:55**.

193. మూసా ('అ.స.)తో అల్లాహ్ (సు.తా.) మాట్లాడిన దానికి చూడండి, **4:164**. 'ఈసా ('అ.స.) సూచనల కొరకు చూడండి, **3:46,49**.

194 . ఈ విధమైన ఆయత్ ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. అల్లాహ్ (సు.తా.)కు తాను అవతరింపజేసిన ధర్మంలో భేదాభిప్రాయాలు కల్పించటం ఏ మాత్రం నచ్చదు. ప్రజలంతా ఆయన అవతరింపజేసిన ధర్మాన్నే అనుసరించి నరకాగ్ని నుండి రక్షించబడాలనే అల్లాహుతా'ఆలా కోరిక. కావున ఆయన ప్రవక్తలను మానవుల నుండి ఎన్నుకొని వారిపై దివ్యగ్రంథాలను అవతరింపజేస్తాడు మరియు ము'హమ్మద్ ('స'అస)ను చివరి ప్రవక్తగా ఎన్నుకున్నాడు. అతని తరువాత ఖలీఫాలు మరియు ధర్మశాస్త్రవేత్తలు, ద'అవహ్‌తో అల్లాహ్ (సు.తా.) ధర్మం (ఇస్లాం)ను వ్యాపింపజేస్తున్నారు.

195. చూడండి, **21:28**.

255. అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేడు.[196] ఆయన సజీవుడు,[197] విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.[198] ఆయనకు కునుకురాదు మరియు నిదురరాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే. ఆయన సమ్ముఖంలో - ఆయన అనుజ్ఞలేకుండా - సిఫారసు చేయగల వాడెవడు? వారి ముందున్నదీ మరియు వారి వెనుక నున్నదీ అన్నీ ఆయనకు బాగా తెలుసు.[199] మరియు ఆయన కోరితే తప్ప, ఆయన జ్ఞాన విశేషాలలో ఏ విషయమునూ వారు గ్రహించజాలరు. ఆయన కుర్సీ[200] ఆకాశాలనూ మరియు భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఏ మాత్రం అలసట కలిగించదు. మరియు ఆయన మహోన్నతుడు,[201] సర్వోత్తముడు.

ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ
وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا
ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ
أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ
إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ ۖ
وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا ۚ وَهُوَ ٱلْعَلِىُّ ٱلْعَظِيمُ ﴿٢٥٥﴾

---

196. ఈ ఆయత్ ఆయతల్ కుర్సీ అనబడుతుంది. 'హదీస్'లలో దీని యొక్క ఎన్నో శుభాలు పేర్కొనబడ్డాయి. దీనిని రాత్రి నిద్రపోవటానికి ముందు చదువటం వలన రాత్రంతా షై'తాన్ నుండి రక్షణ దొరుకుతుంది. ప్రతి నమా'జ్ తర్వాత కూడా చదివితే ఎన్నో పుణ్యఫలాలు ఉన్నాయి. ఇందులో అల్లాహుతా'ఆలా యొక్క ఏకత్వం మరియు ఆయన మహిమలు చెప్పబడ్డాయి.

197. అల్-'హయ్యు(**63**): ***The Ever-Living,*** సజీవుడు, నిత్యజీవుడు.

198. అల్-ఖయ్యూమ్(**64**): ***The Eternal,*** శాశ్వితుడు. By whom all things subsist. విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.

199. తఫ్సీర్ అల్-ముయస్సర్‌లో దీని తాత్పర్యం ఈ విధంగా ఇవ్వబడింది: "వారికి ముందు సంభవించనున్నది మరియు ఇంతకు ముందు సంభవించిందీ అన్నీ అల్లాహ్ (సు.తా.)కు బాగా తెలుసు." దీని మరొక తాత్పర్యం ఇలా ఉంది: "వారికి ముందు (పరలోకంలో) సంభవించనున్నది మరియు వెనక (ఇహలోకంలో) సంభవించిందీ, అన్నీ అల్లాహుతా'ఆలాకు బాగా తెలుసు."

200. కుర్సీ: కొందరు వ్యాఖ్యాతలు దీనిని, పాదాలుపెట్టే చోటన్నారు. కొందరు జ్ఞానం, మరికొందరు విశ్వసామ్రాజ్యాధిపత్యం, మరి కొందరు సింహాసనం ('అర్ష్) అన్నారు. కాని అల్లాహ్ (సు.తా.) యొక్క 'సిఫాత్‌లను దివ్యఖుర్ఆన్ మరియు 'స'హీ'హ్ 'హదీస్'లలో బోధించినట్లుగా, వాటికి ఏవిధమైన తాత్పర్యాలు ఇవ్వకుండా వాటిని విశ్వసించాలి. అంటే ఇది ఒక కుర్సీ, 'అర్ష్ కాదు, మరొకటి. అది ఎలా ఉంటుంది, దానిపై అల్లాహుతా'ఆలా ఎలా కూర్చుంటాడు మేము వివరించలేము, ఎందుకంటే ఆ వాస్తవం మనకు తెలియదు.

201. అల్-'అలియ్యు(**37**): ***The Most High,*** మహోన్నతుడు. He above whom is nothing. చూ. **6:100**. అల్-ముత'ఆలి(**78**): ***TheSublime,*** సర్వోన్నతుడు, చూ. **13:9**. ఇవి అల్లాహ్(సు.తా.) అత్యుత్తమ పేర్లు. ఇంకా చూ. అల్-అ'అలా, **87:1**, అత్యున్నతుడు.

لَآ إِكْرَاهَ فِى ٱلدِّينِ ۖ قَد تَّبَيَّنَ ٱلرُّشْدُ مِنَ ٱلْغَىِّ ۚ فَمَن يَكْفُرْ بِٱلطَّٰغُوتِ وَيُؤْمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسْتَمْسَكَ بِٱلْعُرْوَةِ ٱلْوُثْقَىٰ لَا ٱنفِصَامَ لَهَا ۗ وَٱللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢٥٦﴾

256. ధర్మం విషయంలో బలవంతం లేదు.[202] వాస్తవానికి సన్మార్గం (రుష్ద్), దుర్మార్గం నుండి సుస్పష్టం చేయబడింది. కావున కల్పితదైవాన్ని (తా'గూత్‌ను)[203] తిరస్కరించి, అల్లాహ్‌ను విశ్వసించినవాడు, సుస్థిరమైన, ఎన్నటికీ విడిపోని ఆధారాన్ని పట్టుకున్నట్లే. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

ٱللَّهُ وَلِىُّ ٱلَّذِينَ ءَامَنُوا۟ يُخْرِجُهُم مِّنَ ٱلظُّلُمَٰتِ إِلَى ٱلنُّورِ ۖ وَٱلَّذِينَ كَفَرُوٓا۟ أَوْلِيَآؤُهُمُ ٱلطَّٰغُوتُ يُخْرِجُونَهُم مِّنَ ٱلنُّورِ إِلَى ٱلظُّلُمَٰتِ ۗ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٥٧﴾

257. అల్లాహ్ విశ్వసించిన వారి సంరక్షకుడు, ఆయన వారిని చీకటి నుండి తీసి వెలుగులోకి తెస్తాడు. మరియు సత్యాన్ని తిరస్కరించిన వారి రక్షకులు కల్పిత దైవాలు (తా'గూత్); అవి వారిని వెలుగునుండి తీసి చీకటిలోనికి తీసుకొనిపోతాయి. అలాంటి వారు నరకాగ్నివాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

أَلَمْ تَرَ إِلَى ٱلَّذِى حَآجَّ إِبْرَٰهِۦمَ فِى رَبِّهِۦٓ أَنْ ءَاتَىٰهُ ٱللَّهُ ٱلْمُلْكَ إِذْ قَالَ إِبْرَٰهِۦمُ رَبِّىَ ٱلَّذِى يُحْىِۦ وَيُمِيتُ قَالَ أَنَا۠ أُحْىِۦ وَأُمِيتُ ۖ قَالَ إِبْرَٰهِۦمُ فَإِنَّ ٱللَّهَ يَأْتِى بِٱلشَّمْسِ مِنَ ٱلْمَشْرِقِ فَأْتِ بِهَا مِنَ ٱلْمَغْرِبِ فَبُهِتَ ٱلَّذِى كَفَرَ ۗ وَٱللَّهُ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿٢٥٨﴾

258. ఏమీ? అల్లాహ్ (తన అనుగ్రహంతో) సామ్రాజ్యం ఇచ్చిన తరువాత, ఇబ్రాహీమ్‌తో అతని ప్రభువు(అల్లాహ్)ను గురించి వాదించిన వ్యక్తి (నమ్‌రూద్) విషయం నీకు తెలియదా? ఇబ్రాహీమ్: "జీవన్మరణాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయో! ఆయనే నా ప్రభువు." అని అన్నప్పుడు. అతడు: "చావు బ్రతుకులు రెండూ నా అధీనంలోనే ఉన్నాయి." అని అన్నాడు. అప్పుడు ఇబ్రాహీమ్: "సరే! అల్లాహ్ సూర్యుణ్ణి తూర్పునుండి ఉదయింపజేస్తాడు; అయితే నీవు (సూర్యుణ్ణి) పడమరనుండి ఉదయింపజెయ్యి." అని అన్నాడు. దానితో ఆ సత్యతిరస్కారి

---

202. ఇస్లాం ధర్మం స్వీకరించమని ఎవ్వరినీ బలవంతం చేయరాదు. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) మంచీ చెడూ, అనే రెండు మార్గాలను చూపి, వాటిని అనుసరించటం వల్ల లభించే ప్రతిఫలాలను కూడా స్పష్టపరచాడు. కాని అల్లాహ్ (సు.తా.) మార్గాన్ని అనుసరిస్తూ దానిని ఇతరులకు బోధించటాన్ని విరోధించే వారి, అత్యాచారాన్ని నిర్మూలించటానికి ధర్మ పోరాటం (జిహాద్) చేయాలి. ఎందుకంటే ప్రతి వ్యక్తికి తనకు ఇష్టమైన ధర్మాన్ని అనుసరించే స్వాతంత్ర్యం ఉంది.

203 . తా'గూత్ కు ఎన్నో అర్థాలున్నాయి. ముఖ్యంగా అల్లాహుతా'ఆలాకు బదులుగా ఆరాధించే ప్రతి వస్తువు, అంటే షై'తాన్, విగ్రహం, రాయి, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, దైవదూతలు, మానవులు, జిన్నాతులు, గోరీలు, సాధు సన్యాసులు, సత్పురుషులు, మొదలైనవి.

చికాకుపడ్డాడు. మరియు అల్లాహ్ దుర్మార్గం అవలంబించిన ప్రజలకు సన్మార్గం చూపడు.

259. లేక! ఒక వ్యక్తి[204] ఇండ్ల కప్పులన్నీ కూలిపోయి, పాడుపడిన (తలక్రిందులై బోర్లా పడిన) నగరం మీదుగా పోతూ: "వాస్తవానికి! నశించిపోయిన ఈ నగరానికి అల్లాహ్ తిరిగి ఏ విధంగా జీవంపోయగలడు?" అని అన్నాడు. అప్పుడు అల్లాహ్ అతనిని మరణింపజేసి నూరు సంవత్సరాల తరువాత తిరిగి బ్రతికింపజేసి: "ఈ స్థితిలో నీవు ఎంతకాలం ఉంటివి?" అని అడిగాడు. అతడు: "ఒక దినమో, లేక ఒక దినములో కొంత భాగమో!" అని అన్నాడు. దానికి ఆయన: "కాదు, నీవు ఇక్కడ, ఈ (మరణించిన) స్థితిలో, నూరు సంవత్సరాలు ఉంటివి. ఇక నీ అన్నపానీయాల వైపు చూడు, వాటిలో ఏ మార్పూ లేదు. ఇంకా నీవు నీ గాడిదను కూడా చూడు! మేము ప్రజల కొరకు నిన్ను దృష్టాంతంగా చేయదలిచాము. ఇక ఆ (గాడిద) ఎముకలను చూడు, ఏ విధంగా వాటిని ఉద్ధరించి తిరిగి వాటిపై మాంసం కప్పుతామో!" అని అన్నాడు. ఇవి అతనికి స్పష్టంగా తెలిసిన తరువాత అతడు: "నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడని నాకు (ఇప్పుడు) తెలిసింది!" అని అన్నాడు.

أَوۡ كَٱلَّذِي مَرَّ عَلَىٰ قَرۡيَةٖ وَهِيَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا قَالَ أَنَّىٰ يُحۡيِۦ هَٰذِهِ ٱللَّهُ بَعۡدَ مَوۡتِهَاۖ فَأَمَاتَهُ ٱللَّهُ مِاْئَةَ عَامٖ ثُمَّ بَعَثَهُۥۖ قَالَ كَمۡ لَبِثۡتَۖ قَالَ لَبِثۡتُ يَوۡمًا أَوۡ بَعۡضَ يَوۡمٖۖ قَالَ بَل لَّبِثۡتَ مِاْئَةَ عَامٖ فَٱنظُرۡ إِلَىٰ طَعَامِكَ وَشَرَابِكَ لَمۡ يَتَسَنَّهۡۖ وَٱنظُرۡ إِلَىٰ حِمَارِكَ وَلِنَجۡعَلَكَ ءَايَةٗ لِّلنَّاسِۖ وَٱنظُرۡ إِلَى ٱلۡعِظَامِ كَيۡفَ نُنشِزُهَا ثُمَّ نَكۡسُوهَا لَحۡمٗاۚ فَلَمَّا تَبَيَّنَ لَهُۥ قَالَ أَعۡلَمُ أَنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَيۡءٖ قَدِيرٞ ٢٥٩

260. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీమ్: "ఓ నా ప్రభూ! నీవు మృతులను ఎలా సజీవులుగా చేస్తావో నాకు చూపు!" అని అన్నప్పుడు. (అల్లాహ్) అన్నాడు: "ఏమీ? నీకు విశ్వాసంలేదా?" దానికి (ఇబ్రాహీమ్): "ఉంది, కానీ నా మనస్సు తృప్తికొరకు అడుగుతున్నాను!" అని అన్నాడు. అపుడు (అల్లాహ్): "నాలుగు పక్షులను తీసుకో, వాటిని బాగా మచ్చిక చేసుకో!

وَإِذۡ قَالَ إِبۡرَٰهِـۧمُ رَبِّ أَرِنِي كَيۡفَ تُحۡيِ ٱلۡمَوۡتَىٰۖ قَالَ أَوَلَمۡ تُؤۡمِنۖ قَالَ بَلَىٰ وَلَٰكِن لِّيَطۡمَئِنَّ قَلۡبِيۖ قَالَ فَخُذۡ أَرۡبَعَةٗ مِّنَ ٱلطَّيۡرِ فَصُرۡهُنَّ إِلَيۡكَ ثُمَّ ٱجۡعَلۡ عَلَىٰ كُلِّ جَبَلٖ مِّنۡهُنَّ جُزۡءٗا ثُمَّ ٱدۡعُهُنَّ يَأۡتِينَكَ سَعۡيٗاۚ وَٱعۡلَمۡ أَنَّ ٱللَّهَ عَزِيزٌ حَكِيمٞ ٢٦٠

---

204. ఈ వ్యక్తి 'ఉజైర్ ('అ.స.) అని కొందరు స'హాబీల మరియు తాబయీన్‌ల అభిప్రాయం. నిజం అల్లాహ్ (సు.తా.)కే తెలుసు.

తరువాత (వాటిని కోసి) ఒక్కొక్క దాని ఒక్కొక్క భాగాన్ని, ఒక్కొక్క కొండపై పెట్టిరా, మళ్ళీ వాటిని రమ్మని పిలువు, అవి నీ వద్దకు ఎగురుకుంటూ వస్తాయి. కాబట్టి నిశ్చయంగా, అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు అని తెలుసుకో!" అని అన్నాడు.

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ
كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِيْ كُلِّ سُنْۢبُلَةٍ
مِّائَةُ حَبَّةٍ ؕ وَاللّٰهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ
وَاسِعٌ عَلِيْمٌ ﴿٢٦١﴾

261. అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని ఖర్చు చేసేవారి ఉపమానం: ఆ విత్తనంవలే ఉంటుంది, దేనినుండి అయితే ఏడు వెన్నులు పుట్టి ప్రతి వెన్నులో నూరేసి గింజలు ఉంటాయో! మరియు అల్లాహ్ తాను కోరిన వారికి హెచ్చుగా నొసంగుతాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.

اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ
لَا يُتْبِعُوْنَ مَآ اَنْفَقُوْا مَنًّا وَّلَآ اَذًى ۙ لَّهُمْ اَجْرُهُمْ
عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٢٦٢﴾

262. ఎవరైతే, అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని వ్యయంచేసి, ఆ తరువాత తాము చేసిన ఉపకారాన్ని చెప్పుకుంటూ మరియు వారిని బాధిస్తూ ఉండరో, అలాంటి వారి ప్రతిఫలం, వారి ప్రభువు వద్ద ఉంది.[205] మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా! (**1/8**)

قَوْلٌ مَّعْرُوْفٌ وَّمَغْفِرَةٌ خَيْرٌ مِّنْ صَدَقَةٍ يَّتْبَعُهَآ
اَذًى ؕ وَاللّٰهُ غَنِيٌّ حَلِيْمٌ ﴿٢٦٣﴾

263. * మనస్సును గాయపరిచే దానంకంటే, మృదుభాషణ మరియు క్షమాగుణం ఎంతో మేలైనవి.[206] మరియు అల్లాహ్ స్వయం సమృద్ధుడు,[207] సహనశీలుడు.

---

205. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "పునరుత్థానదినమున అల్లాహ్ (సు.తా.) మూడు రకాల వ్యక్తులతో మాట్లాడడు. వారిలో ఒకడు, తాను చేసిన మేలును మాటిమాటికి చెప్పుకునేవాడు." ('స. ముస్లిం).

206. మహా ప్రవక్త ('స'అస) ప్రవచనం: "*అల్-కలిమతు తయ్యిబ్ సదఖా!*" మంచి మాట పలుకటం కూడా దానమే, ('స. ముస్లిం, కితాబ్ అ'జ్-'జకాత్).

207. 'గనియ్యున్ (అల్-'గనియ్యు-**88**): ***Self-Sufficient,*** స్వయంసమృద్ధుడు. Free from Want. నిరపేక్షాపరుడు, సర్వసంపన్నుడు. **6:133**. అల్-ముగ్ని(**89**): (సేకరించబడిన పదం), ***The Enricher,*** భాగ్యదాత. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

264. ఓ విశ్వాసులారా! (కేవలం) పరులకు చూపటానికి, తన ధనం ఖర్చుచేస్తూ అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించని వాని మాదిరిగా! మీరూ చేసిన మేలును చెప్పుకొని (ఉపకారం పొందిన వారిని) కష్టపెట్టి, మీ దాన ధర్మాలను వ్యర్థపరచుకోకండి. ఇలాంటి వాని పోలిక మట్టి కప్పుకున్న ఒక నున్నని బండపై భారీ వర్షం కురిసి (మట్టి కొట్టుకుపోగా) అది ఉత్తగా మిగిలిపోయి నట్లుగా ఉంటుంది.[208] ఇలాంటి వారు తాము సంపాదించిన దానినుండి ఏమీ చేయలేరు. మరియు అల్లాహ్ సత్యతిరస్కారులకు సన్మార్గం చూపడు.

يا أيها الذين آمنوا لا تبطلوا صدقاتكم بالمن
والأذى كالذي ينفق ماله رئاء الناس ولا
يؤمن بالله واليوم الآخر فمثله كمثل صفوان
عليه تراب فأصابه وابل فتركه صلدا لا يقدرون
على شيء مما كسبوا والله لا يهدي القوم
الكافرين ﴿٢٦٤﴾

265. మరియు అల్లాహ్ ప్రీతిపొందే ఉద్దేశంతో మరియు ఆత్మ స్థిరత్వంతో ధనాన్ని ఖర్చు చేసే వారి పోలిక: మెట్ట భూమిపై నున్న ఒక తోటవలె ఉంటుంది. దానిపై భారీవర్షం కురిసినపుడు అది రెండింతల ఫలమునిస్తుంది. భారీవర్షం కాక చినుకులు (కురిసినా దానికి చాలు). మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

ومثل الذين ينفقون أموالهم ابتغاء
مرضات الله وتثبيتا من أنفسهم كمثل
جنة بربوة أصابها وابل فآتت أكلها
ضعفين فإن لم يصبها وابل فطل والله
بما تعملون بصير ﴿٢٦٥﴾

266. ఏమీ? మీలో ఎవరికైనా ఖర్జూరపు మరియు ద్రాక్ష వనాలుండి, వాటిక్రింది నుండి సెలయేళ్ళు ప్రవహిస్తూ, సర్వవిధాల ఫలాలు లభిస్తూవుండి, అతనికి ముసలితనం వచ్చి, బలహీనులైన పిల్లలున్న సంకటసమయంలో, ఆ తోట మంటలుగల సుడిగాలివీచి కాలిపోవటం, ఎవరికైనా సమ్మతమేనా? మీరు ఆలోచించటానికి, ఈ విధంగా అల్లాహ్ తన సూచనలను (ఆయాత్‌లను) మీకు విశదీకరిస్తున్నాడు.[209]

أيود أحدكم أن تكون له جنة من نخيل
وأعناب تجري من تحتها الأنهار له فيها من
كل الثمرات وأصابه الكبر وله ذرية ضعفاء
فأصابها إعصار فيه نار فاحترقت كذلك
يبين الله لكم الآيات لعلكم تتفكرون ﴿٢٦٦﴾

---

208. దీని అర్థం: ఒకడు బండ మీద ఉన్న మట్టిలో విత్తనం నాటిన తరువాత పెద్ద వర్షం కురిసి ఆ మట్టి అంతా కొట్టుకొని పోతే, ఆ విత్తనం ఏ విధంగా ఫలించగలదు? అదే విధంగా దానధర్మాలు చేసేవారు తాముచేసిన మేలు పదేపదే చెప్పి, ఉపకారం పొందిన వ్యక్తిని బాధపెడితే వారికెట్టి ప్రతిఫలం దొరుకదు.

209. ఇబ్నె 'అబ్బాస్ మరియు 'ఉమర్ (ర'ది.'అన్హుమ్)ల కథనం: "ఇది ఆ వ్యక్తి ఉదాహరణ,

يٰٓاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡۤا اَنۡفِقُوۡا مِنۡ طَيِّبٰتِ مَا
كَسَبۡتُمۡ وَمِمَّاۤ اَخۡرَجۡنَا لَـكُمۡ مِّنَ الۡاَرۡضِ ۖ وَلَا
تَيَمَّمُوا الۡخَبِيۡثَ مِنۡهُ تُنۡفِقُوۡنَ وَلَسۡتُمۡ
بِاٰخِذِيۡهِ اِلَّاۤ اَنۡ تُغۡمِضُوۡا فِيۡهِ ؕ وَاعۡلَمُوۡۤا اَنَّ
اللّٰهَ غَنِىٌّ حَمِيۡدٌ ﴿٢٦٧﴾

267. ఓ విశ్వాసులారా! మీరు సంపాదించిన దాని నుండి మరియు మేము మీ కొరకు భూమి నుండి ఉత్పత్తిచేసిన వాటినుండి, మేలైన వాటినే (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టండి. ఏ వస్తువులనైతే మీరు కండ్లు మూసుకునే గానీ తీసుకోరో, అలాంటి చెడ్డ వస్తువులను (ఇతరులపై) ఖర్చుచేయటానికి ఉద్దేశించకండి. మరియు అల్లాహ్ స్వయంసమృద్ధుడు, ప్రశంసనీయుడని[210] తెలుసుకోండి.

اَلشَّيۡطٰنُ يَعِدُكُمُ الۡفَقۡرَ وَيَاۡمُرُكُمۡ
بِالۡفَحۡشَآءِ ۚ وَاللّٰهُ يَعِدُكُمۡ مَّغۡفِرَةً مِّنۡهُ
وَفَضۡلًا ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيۡمٌ ۖۚ ﴿٢٦٨﴾

268. షైతాన్ దారిద్ర్య ప్రమాదం చూపి (భయపెట్టి), మిమ్మల్ని నీచకార్యాలు చేయటానికి ప్రేరేపిస్తుంటాడు. కాని అల్లాహ్ తనవైపు నుండి మిమ్మల్ని క్షమిస్తానని, అనుగ్రహిస్తానని వాగ్దానం చేస్తున్నాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి,[211] సర్వజ్ఞుడు.

يُّؤۡتِى الۡحِكۡمَةَ مَنۡ يَّشَآءُ ۚ وَمَنۡ يُّؤۡتَ
الۡحِكۡمَةَ فَقَدۡ اُوۡتِىَ خَيۡرًا كَثِيۡرًا ؕ وَمَا
يَذَّكَّرُ اِلَّاۤ اُولُوا الۡاَلۡبَابِ ﴿٢٦٩﴾

269. ఆయన తాను కోరిన వారికి వివేకాన్ని ప్రసాదిస్తాడు.[212] మరియు వివేకం పొందిన వాడు, వాస్తవంగా సర్వసంపదలను పొందిన వాడే! కాని బుద్ధిమంతులు తప్ప వేరేవారు దీనిని గ్రహించలేరు.

ఎవడైతే తన జీవితమంతా మంచికార్యాలు చేసి చివరి రోజులలో షైతాన్ వలలో చిక్కుకొని అల్లాహ్(సు.తా.)కు అవిధేయుడై పోతాడో! అలాంటి వాడు చేసిన పుణ్యకార్యాలన్నీ వ్యర్థమైపోతాయి." ('స. బు'ఖారీ, కితాబ్ అత్-తఫ్సీర్).

210. 'హమీదున్ (అల్-'హమీదు-**57**): ***The Praiseworthy***, . *ప్రశంసనీయుడు*,. He who is Praised, in every case, *ప్రశంసార్హుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు*. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి, చూడండి, **14:1**.

211. *వాసి'ఉన్*, (అల్-వాసి'ఉ-**46**): ***The All-Embrasing,*** సర్వవ్యాప్తి. సర్వోపగతుడు, సర్వం తెలిసినవాడు, అపారుడు, ఉదారుడు. విస్తారుడు. చూడండి, **2:115**.

212. *'హిక్మతున్:* అంటే, వివేకం, తెలివి, జ్ఞానం, సూక్ష్మబుద్ధి, నేర్పు, ప్రపంచజ్ఞానం మొదలైనవి అని అర్థం. ఇక్కడ ఖుర్ఆన్‌ను మరియు దైవప్రవక్త ('స'అస) సంప్రదాయాలను అర్థం చేసుకొని, వాటి ప్రకారం నడచుకోవటం అని అర్థం. ఇద్దరు వ్యక్తులతో ఈర్ష్యపడవచ్చు. (**1**) అల్లాహ్ (సు.తా.) ధనం ప్రసాదించగా, అతడు దానిని అల్లాహుతా'ఆలా మార్గంలో ఖర్చుచేసే వాడు. (**2**) అల్లాహ్ (సు.తా.) వివేకం ప్రసాదించగా, అతడు దానితో న్యాయమైన తీర్పుచేసే వాడు మరియు ఇతరులకు దానిని బోధించే వాడు, ('స. బు'ఖారీ. కితాబ్ అల్-'ఇల్మ్ వల్-'హిక్మహ్).

270. మరియు, మీరు (ఇతరులపై) ఏమి ఖర్చుచేసినా, లేక ఏ మొక్కుబడి చేసుకున్నా,[213] నిశ్చయంగా అల్లాహ్‌కు అంతా తెలుస్తుంది. మరియు దుర్మార్గులకు సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు.

وَمَآ اَنۡفَقۡتُمۡ مِّنۡ نَّفَقَةٍ اَوۡ نَذَرۡتُمۡ مِّنۡ نَّذۡرٍ فَاِنَّ اللّٰهَ يَعۡلَمُهٗ ‌ؕ وَمَا لِلظّٰلِمِيۡنَ مِنۡ اَنۡصَارٍ ﴿۲۷۰﴾

271. మీరు బహిరంగంగా దానాలు చేయటం మంచిదే! కాని, గుప్తంగా నిరుపేదలకు ఇస్తే! అది మీకు అంత కంటే మేలైనది. మరియు ఆయన మీ ఎన్నో పాపాలను (దీని వల్ల) రద్దుచేస్తాడు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (1/4)

اِنۡ تُبۡدُوا الصَّدَقٰتِ فَنِعِمَّا هِىَ ‌ۚ وَاِنۡ تُخۡفُوۡهَا وَتُؤۡتُوۡهَا الۡفُقَرَآءَ فَهُوَ خَيۡرٌ لَّكُمۡ‌ؕ وَيُكَفِّرُ عَنۡكُمۡ مِّنۡ سَيِّاٰتِكُمۡ‌ؕ وَاللّٰهُ بِمَا تَعۡمَلُوۡنَ خَبِيۡرٌ ﴿۲۷۱﴾

272. * (ఓ ప్రవక్తా!) వారిని సన్మార్గాన్ని అవలంబించేటట్లు చేయటం నీ బాధ్యత కాదు. కాని, అల్లాహ్ తానుకోరిన వారికి సన్మార్గం చూపుతాడు. మరియు మీరు మంచి మార్గంలో ఖర్చుచేసేది మీ (మేలు) కొరకే. మీరు ఖర్చుచేసేది అల్లాహ్ ప్రీతిని పొంద టానికే అయిఉండాలి. మీరు మంచి మార్గంలో ఏమి ఖర్చుచేసినా, దాని ఫలితం మీకు పూర్తిగా లభిస్తుంది మరియు మీకు ఎలాంటి అన్యాయం జరుగదు.

لَيۡسَ عَلَيۡكَ هُدٰٮهُمۡ وَلٰـكِنَّ اللّٰهَ يَهۡدِىۡ مَنۡ يَّشَآءُ ‌ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ خَيۡرٍ فَلِاَنۡفُسِكُمۡ‌ؕ وَمَا تُنۡفِقُوۡنَ اِلَّا ابۡتِغَآءَ وَجۡهِ اللّٰهِ‌ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ خَيۡرٍ يُّوَفَّ اِلَيۡكُمۡ وَاَنۡتُمۡ لَا تُظۡلَمُوۡنَ ﴿۲۷۲﴾

273. అల్లాహ్ మార్గంలో నిమగ్నులైన కారణంగా (తమ జీవనోపాధికొరకు) భూమిలో తిరిగే అవకాశం లేక లేమికి గురిఅయ్యే పేదవారు (ధనసహాయానికి అర్హులు). ఎరుగని మనిషి వారి అడగక పోవటాన్ని చూసి, వారు ధనవంతులని భావించవచ్చు! (కాని) వారి ముఖచిహ్నాలు చూసి నీవువారినిగుర్తించగలవు. వారు ప్రజలను పట్టు బట్టి అడిగేవారుకారు.మరియుమీరుమంచి కొరకు ఏమి ఖర్చుచేసినా అది అల్లాహ్‌కు తప్పక తెలుస్తుంది.

لِلۡفُقَرَآءِ الَّذِيۡنَ اُحۡصِرُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ لَا يَسۡتَطِيۡعُوۡنَ ضَرۡبًا فِى الۡاَرۡضِ يَحۡسَبُهُمُ الۡجَاهِلُ اَغۡنِيَآءَ مِنَ التَّعَفُّفِ‌ۚ تَعۡرِفُهُمۡ بِسِيۡمٰهُمۡ‌ۚ لَا يَسۡـئَلُوۡنَ النَّاسَ اِلۡحَـافًا ‌ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ خَيۡرٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيۡمٌ ﴿۲۷۳﴾

---

213. ఏదైనా మంచి పనికి పూనుకొని అది పూర్తిఅయితే నేను అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఇంత ఖర్చుచేస్తాను, లేక సత్కార్యం చేస్తాను, అని మొక్కుబడి చేసుకుంటే! దానిని పూర్తిచేయాలి. అల్లాహ్ (సు.తా.) పేరట చేసే మొక్కుబడి కూడా, నమా'జ్ మరియు ఉపవాసం మాదిరిగా అల్లాహ్ (సు.తా.) ఆరాధనయే. కాబట్టి అల్లాహ్ (సు.తా.)తప్ప ఇతరులపేరట మొక్కుబడి చేయటం షిర్క్ అంటే అల్లాహ్ (సు.తా.) క్షమించని మహాపాపం.

الَّذِينَ يُنفِقُونَ أَمْوَالَهُم بِاللَّيْلِ
وَالنَّهَارِ سِرًّا وَعَلَانِيَةً فَلَهُمْ أَجْرُهُمْ
عِندَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُونَ ﴿٢٧٤﴾

274. ఎవరైతే తమ సంపదను (అల్లాహ్ మార్గంలో) రేయింబవళ్ళు బహిరంగం గానూ మరియు రహస్యంగానూ ఖర్చుచేస్తారో, వారు తమ ప్రతిఫలాన్ని తమ ప్రభువువద్ద పొందుతారు. మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా![214]

الَّذِينَ يَأْكُلُونَ الرِّبَا لَا يَقُومُونَ إِلَّا كَمَا
يَقُومُ الَّذِي يَتَخَبَّطُهُ الشَّيْطَانُ مِنَ الْمَسِّ
ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا إِنَّمَا الْبَيْعُ مِثْلُ الرِّبَا وَأَحَلَّ
اللَّهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبَا فَمَن جَاءَهُ مَوْعِظَةٌ
مِّن رَّبِّهِ فَانتَهَىٰ فَلَهُ مَا سَلَفَ وَأَمْرُهُ إِلَى اللَّهِ
وَمَنْ عَادَ فَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ هُمْ فِيهَا
خَالِدُونَ ﴿٢٧٥﴾

275. ఎవరైతే వడ్డీ తింటారో![215] వారిస్థితి (పునరుత్థాన దినమున) షై'తాన్ తాకడం వల్ల భ్రమపరచబడిన వ్యక్తి స్థితివలె ఉంటుంది. ఇది ఎందుకంటే! వారు: "వ్యాపారం కూడా వడ్డీ లాంటిదే!" అని చెప్పడం. కాని అల్లాహ్ వ్యాపారాన్ని ధర్మసమ్మతం ('హలాల్) చేశాడు మరియు వడ్డీని నిషిద్ధం ('హరామ్) చేశాడు. కనుక తన ప్రభువు చేసిన ఈ హితబోధ అందిన వ్యక్తి ముమ్ముందు వడ్డీ తినటం త్యజిస్తే, అతడు పూర్వం తిన్నదేదో తిన్నాడు. అతని వ్యవహారమంతా అల్లాహ్‌కే చెందుతుంది. (ఈ ఆదేశం తరువాత ఈ దుర్వ్యవహారానికి) పాల్పడేవారు నరకవాసు లవుతారు, అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు.

يَمْحَقُ اللَّهُ الرِّبَا وَيُرْبِي الصَّدَقَاتِ وَاللَّهُ
لَا يُحِبُّ كُلَّ كَفَّارٍ أَثِيمٍ ﴿٢٧٦﴾

276. అల్లాహ్ వడ్డీ (ఆదాయాన్ని) నశింప జేస్తాడు మరియు దానధర్మాలు (చేసే వారికి) వృద్ధినొసంగుతాడు. మరియు సత్య తిరస్కారుడు (కృతఘ్నుడు), పాపిష్ఠుడు అయిన వ్యక్తిని అల్లాహ్ ప్రేమించడు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَأَقَامُوا
الصَّلَاةَ وَآتَوُا الزَّكَاةَ لَهُمْ أَجْرُهُمْ عِندَ
رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٢٧٧﴾

277. నిశ్చయంగా విశ్వసించి సత్కార్యాలు చేసేవారికీ మరియు నమా'జ్ స్థాపించే వారికీ, 'జకాత్ ఇచ్చేవారికీ, తమ ప్రభువువద్ద తగిన ప్రతిఫలం లభిస్తుంది మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

---

214. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-2, 'హదీస్' నం. **504**.

215. రిబా': వడ్డీ, అంటే ఎక్కువ తీసుకోవటం. ఒకనికి అప్పు ఇచ్చి, స్వంత ఉపయోగానికైనా సరే లేక వ్యాపారానికైనా సరే ఇచ్చిన దానికంటే ఎక్కువ తీసుకోవటమే వడ్డీ. అది 'హరామ్. అది డబ్బు అయినా సరే, లేక ఏ వస్తువు అయినా సరే. చూడండి, **30:39**.

278. ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు మీరు (నిజంగా) విశ్వాసులే అయితే, మీకు రావలసిన వడ్డీని విడిచిపెట్టండి.[216]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَذَرُوا۟ مَا بَقِىَ
مِنَ ٱلرِّبَوٰٓا۟ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٢٧٨﴾

279. కాని, ఒకవేళ మీరు అలా చేయక పోతే! అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని తరఫునుండి యుద్ధప్రకటన ఉందని తెలుసు కోండి.[217] కాని మీరు పశ్చాత్తాపపడితే (వడ్డీ వదలుకుంటే), మీ అసలు సొమ్ము మీకు లభిస్తుంది. మీరు (ఇతరులకు) అన్యాయం చేయకండి మరియు మీకూ అన్యాయం జరుగదు.

فَإِن لَّمْ تَفْعَلُوا۟ فَأْذَنُوا۟ بِحَرْبٍ مِّنَ ٱللَّهِ
وَرَسُولِهِۦ ۖ وَإِن تُبْتُمْ فَلَكُمْ رُءُوسُ أَمْوَٰلِكُمْ
لَا تَظْلِمُونَ وَلَا تُظْلَمُونَ ﴿٢٧٩﴾

280. మరియు (మీ బాకీదారుడు ఆర్థిక) ఇబ్బందులలో ఉంటే, అతని పరిస్థితి, కుదిరేవరకూ గడువునివ్వండి. ఒకవేళ మీరు దానమని వదిలిపెడితే అది మీకు ఎంతో మేలైనది, ఇది మీకు తెలిస్తే (ఎంత బాగుండేది)![218]

وَإِن كَانَ ذُو عُسْرَةٍ فَنَظِرَةٌ إِلَىٰ مَيْسَرَةٍ ۚ وَأَن
تَصَدَّقُوا۟ خَيْرٌ لَّكُمْ ۖ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٢٨٠﴾

281. మరియు మీరు తిరిగి అల్లాహ్ సమక్షానికి చేరుకోబోయే ఆ దినానికి భయపడండి. అప్పుడు ప్రతి వ్యక్తికి తన కర్మల ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారికెలాంటి అన్యాయం జరుగదు.[219]

وَٱتَّقُوا۟ يَوْمًا تُرْجَعُونَ فِيهِ إِلَى ٱللَّهِ ۖ ثُمَّ تُوَفَّىٰ
كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٨١﴾

---

216. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**3**, 'హదీస్' నం. **299**. మరియు 'స. బు'ఖారీ పుస్తకం-**7**, 'హ. నం. **845**.

217. 'స. బు'ఖారీ, పుస్తకం-**3**, 'హదీస్' నం. **506** మరియు 'స. బు'ఖారీ, పుస్తకం-**9**, 'హదీస్' నం.**171**.

218. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**4**, 'హదీస్' నం. **687**.

219 . ఇబ్నె-'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: 'ఇది దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై అవతరింపజేయబడిన చివరి ఆయత్ ('స. బు'ఖారీ మరియు ఫ'త్హ్ అల్-బారీ).

282. ఓ విశ్వాసులారా! మీరు పరస్పరం ఒక నిర్ణీతకాలం కొరకు అప్పు తీసుకున్నప్పుడు, దానిని వ్రాసిపెట్టుకోండి.[220] మరియు మీలో పత్రం వ్రాసేవాడు, న్యాయంగా వ్రాయాలి. మరియు వ్రాసేవాడు నిరాకరించకుండా, అల్లాహ్ నేర్పినట్లు వ్రాయాలి. ఋణగ్రహీత అల్లాహ్‌కు భయపడి, నిర్ణీత షరతులను తగ్గించకుండా, చెప్పి వ్రాయించాలి. ఋణగ్రహీత అల్పజ్ఞాని లేక సామర్థ్యం లేనివాడు లేక బలహీనుడు మరియు తాను చెప్పి వ్రాయించలేనివాడైతే, అతని సంరక్షకుడు న్యాయంగా వ్రాయించాలి. మరియు మీలో ఇద్దరు మగవారిని సాక్ష్యమివ్వటానికి సాక్షులుగా ఉంచుకోండి. ఇద్దరు పురుషులు దొరకని పక్షమున ఒక పురుషుడు మరియు మీకు సమ్మతమైన ఇద్దరు స్త్రీలను సాక్షులుగా తీసుకోండి. (ఎందుకంటే) వారిలో ఒకామె మరచిపోతే, రెండవ స్త్రీ ఆమెకు జ్ఞాపకం చేయించవచ్చు. మరియు పిలువబడి నప్పుడు సాక్షులు, సాక్ష్యమివ్వటానికి నిరాకరించకూడదు. మరియు వ్యవహారం చిన్నదైనా పెద్దదైనా దానిని గడువు నిర్ణయంతోపాటు వ్రాసిపెట్టటానికి అశ్రద్ధ చూపకూడదు. అల్లాహ్ దృష్టిలో ఇది న్యాయ సమ్మతమైనది మరియు స్థిరమైన సాక్ష్యంగా తోడ్పడుతుంది మరియు ఏ విధమైన సందేహాలకు అవకాశం లేకుండా చేస్తుంది. కాని, మీరు అప్పటికప్పుడు ఇచ్చిపుచ్చు కొనే (సాధారణ) లావాదేవీలు చేస్తున్నపుడు వ్రాయకున్నా

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا تَدَايَنتُم بِدَيْنٍ إِلَىٰٓ أَجَلٍ
مُّسَمًّى فَٱكْتُبُوهُ ۚ وَلْيَكْتُب بَّيْنَكُمْ كَاتِبٌۢ بِٱلْعَدْلِ ۚ
وَلَا يَأْبَ كَاتِبٌ أَن يَكْتُبَ كَمَا عَلَّمَهُ ٱللَّهُ ۚ فَلْيَكْتُبْ
وَلْيُمْلِلِ ٱلَّذِى عَلَيْهِ ٱلْحَقُّ وَلْيَتَّقِ ٱللَّهَ رَبَّهُۥ وَلَا
يَبْخَسْ مِنْهُ شَيْـًٔا ۚ فَإِن كَانَ ٱلَّذِى عَلَيْهِ ٱلْحَقُّ
سَفِيهًا أَوْ ضَعِيفًا أَوْ لَا يَسْتَطِيعُ أَن يُمِلَّ هُوَ
فَلْيُمْلِلْ وَلِيُّهُۥ بِٱلْعَدْلِ ۚ وَٱسْتَشْهِدُواْ شَهِيدَيْنِ
مِن رِّجَالِكُمْ ۖ فَإِن لَّمْ يَكُونَا رَجُلَيْنِ فَرَجُلٌ
وَٱمْرَأَتَانِ مِمَّن تَرْضَوْنَ مِنَ ٱلشُّهَدَآءِ أَن
تَضِلَّ إِحْدَىٰهُمَا فَتُذَكِّرَ إِحْدَىٰهُمَا ٱلْأُخْرَىٰ ۚ وَلَا
يَأْبَ ٱلشُّهَدَآءُ إِذَا مَا دُعُواْ ۚ وَلَا تَسْـَٔمُوٓاْ أَن
تَكْتُبُوهُ صَغِيرًا أَوْ كَبِيرًا إِلَىٰٓ أَجَلِهِۦ ۚ ذَٰلِكُمْ أَقْسَطُ
عِندَ ٱللَّهِ وَأَقْوَمُ لِلشَّهَٰدَةِ وَأَدْنَىٰٓ أَلَّا تَرْتَابُوٓاْ ۖ
إِلَّآ أَن تَكُونَ تِجَٰرَةً حَاضِرَةً تُدِيرُونَهَا
بَيْنَكُمْ فَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَلَّا
تَكْتُبُوهَا ۗ وَأَشْهِدُوٓاْ إِذَا تَبَايَعْتُمْ ۚ وَلَا
يُضَآرَّ كَاتِبٌ وَلَا شَهِيدٌ ۚ وَإِن تَفْعَلُواْ فَإِنَّهُۥ
فُسُوقٌۢ بِكُمْ ۗ وَٱتَّقُواْ ٱللَّهَ ۖ وَيُعَلِّمُكُمُ ٱللَّهُ ۗ
وَٱللَّهُ بِكُلِّ شَىْءٍ عَلِيمٌ ﴿٢٨٢﴾

---

220. ఈ ఆయత్ ఖుర్ఆన్‌లోని అన్ని ఆయత్‌ల కంటే పెద్దది. దీనిని ఆయతేదైన్ అంటారు. అప్పు ఇచ్చి పుచ్చుకోవడం ఎంతో ముఖ్య విషయం. 'హదీస్'లలో: వడ్డీ దొరకదని అప్పు ఇవ్వడం మానుకోకూడదని మరియు అప్పు ఇచ్చేవానికి ఎంతో పుణ్యముందని పేర్కొనబడింది. కాని, ఇచ్చేవానికి అతని సొమ్ము తిరిగి రాగలదనే నమ్మకం కూడా ఉండాలి. దానికి మూడు విషయాలు సూచించబడ్డాయి. (1) దాని గడువు నిర్ణయించుకోవాలి.(2) దానిని వ్రాయించుకోవాలి. (3) ఇద్దరు ముస్లిం పురుషులు లేక ఒక ముస్లిం పురుషుడు మరియు ఇద్దరు ముస్లిం స్త్రీలను సాక్షులుగా పెట్టుకోవాలి.

దోషంలేదు. కాని, వ్యాపార వ్యవహారాలు నిర్ణయించేటప్పుడు సాక్షులను పెట్టుకోండి. కాని వ్రాసేవానికి గానీ, సాక్షులకు గానీ ఏ విధమైన హాని జరుగకూడదు. ఒకవేళ అలా జరిగితే! నిశ్చయంగా, అది మీకు పాపం. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు ఇది అల్లాహ్ మీకు నేర్పు తున్నాడు. మరియు అల్లాహ్‌కు ప్రతిదాని జ్ఞానంఉంది. (3/8)

وَاِنۡ كُنۡتُمۡ عَلٰى سَفَرٍ وَّلَمۡ تَجِدُوۡا كَاتِبًا فَرِهٰنٌ مَّقۡبُوۡضَةٌ ؕ فَاِنۡ اَمِنَ بَعۡضُكُمۡ بَعۡضًا فَلۡيُؤَدِّ الَّذِى اؤۡتُمِنَ اَمَانَـتَهٗ وَلۡيَتَّقِ اللّٰهَ رَبَّهٗ ؕ وَلَا تَكۡتُمُوا الشَّهَادَةَ ؕ وَمَنۡ يَّكۡتُمۡهَا فَاِنَّهٗۤ اٰثِمٌ قَلۡبُهٗ ؕ وَاللّٰهُ بِمَا تَعۡمَلُوۡنَ عَلِيۡمٌ ﴿۲۸۳﴾

283. * మరియు మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు, (పత్రం) వ్రాసేవాడు దొరకని పక్షంలో సొమ్మును కుదువపెట్టుకోవచ్చు.[221] మీకు ఒకరిపై ఒకరికి నమ్మకం ఉంటే నమ్మకంగా ఇచ్చిన దానిని (అప్పును) తిరిగి అతడు వాపసుచేయాలి. మరియు తన ప్రభువైన అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండాలి. మరియు మీరు సాక్ష్యాన్ని (ఎన్నడూ) దాచకండి. మరియు (సాక్ష్యాన్ని) దాచేవాని హృదయం పాపభరితమైనది. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الۡاَرۡضِ ؕ وَاِنۡ تُبۡدُوۡا مَا فِىۡۤ اَنۡفُسِكُمۡ اَوۡ تُخۡفُوۡهُ يُحَاسِبۡكُمۡ بِهِ اللّٰهُ ؕ فَيَغۡفِرُ لِمَنۡ يَّشَآءُ وَيُعَذِّبُ مَنۡ يَّشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ﴿۲۸۴﴾

284. ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌దే! మీరు మీ మనస్సులలో ఉన్నది, వెలుబుచ్చినా లేక దాచినా అల్లాహ్ మీ నుంచి దాని లెక్కతీసుకుంటాడు.[222] మరియు ఆయన తాను కోరినవానిని క్షమిస్తాడు మరియు తాను కోరినవానిని శిక్షిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

---

221. తాకట్టు యొక్క ఉద్దేశం, కేవలం అప్పు ఇచ్చేవాడి సొమ్ము తిరిగి అతనికి దొరుకుతుందనే యథార్థానికే! అతనికి తాకట్టు పెట్టుకొన్న వస్తువును ఉపయోగించుకునే హక్కు లేదు. అది వడ్డీ అవుతుంది. కాని తాకట్టు పెట్టుకున్న వస్తువుపై ఆదాయం వస్తే దానినుండి దాని ఖర్చుతీసి మిగిలింది దాని యజమానికి ఇవ్వాలి. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-3, 'హ. నం. **685**.

222. ఈ ఆయత్ అవతరింపజేయబడినపుడు స'హాబీలు దైవప్రవక్త ('స'అస) దగ్గర హాజరై ఇలా విన్నవించుకున్నారు: ''ఓ ప్రవక్తా ('స'అస)! నమా'జ్ ఉపవాసం, 'జకాత్ మరియు జిహాద్ మా

285. ఈ ప్రవక్త తన ప్రభువు తరఫునుండి, తనపై అవతరింపజేయబడిన దానిని విశ్వసించాడు[223] మరియు (అదేవిధంగా) విశ్వాసులు కూడా (విశ్వసించారు). వారంతా అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించారు. వారంటారు: "మేము ఆయన ప్రవక్తల మధ్య ఎలాంటి భేద భావాలను చూపము. మరియు మేము (ఆదేశం) విన్నాము మరియు దానిని శిరసా వహించాము, నీ క్షమాభిక్షను అర్థిస్తున్నాము, ఓ మా ప్రభూ! మా గమ్యస్థానం నీ వైపుకే ఉంది.

آمَنَ الرَّسُولُ بِمَا أُنزِلَ إِلَيْهِ مِن رَّبِّهِ وَالْمُؤْمِنُونَ ۚ كُلٌّ آمَنَ بِاللَّهِ وَمَلَائِكَتِهِ وَكُتُبِهِ وَرُسُلِهِ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِّن رُّسُلِهِ ۚ وَقَالُوا سَمِعْنَا وَأَطَعْنَا ۖ غُفْرَانَكَ رَبَّنَا وَإِلَيْكَ الْمَصِيرُ ﴿٢٨٥﴾

286. "అల్లాహ్, ఏ ప్రాణి పైననూ దాని శక్తికి మించిన భారం వేయడు. తాను సంపాదించిన దాని (పుణ్య) ఫలితం దానికి లభిస్తుంది మరియు తాను చేసిన దుష్కర్మల శిక్ష అది అనుభవిస్తుంది. ఓ మా ప్రభూ! మేము మరచినా లేక తప్పు చేసినా మమ్మల్ని పట్టకు! ఓ మా ప్రభూ! పూర్వం వారిపై మోపినట్టి భారం మాపై మోపకు. ఓ మా ప్రభూ! మేము సహించలేని భారం మాపై వేయకు. మమ్మల్ని మన్నించు, మమ్మల్ని క్షమించు

لَا يُكَلِّفُ اللَّهُ نَفْسًا إِلَّا وُسْعَهَا ۚ لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ ۗ رَبَّنَا لَا تُؤَاخِذْنَا إِن نَّسِينَا أَوْ أَخْطَأْنَا ۚ رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَا إِصْرًا كَمَا حَمَلْتَهُ عَلَى الَّذِينَ مِن قَبْلِنَا ۚ رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِ ۖ وَاعْفُ عَنَّا وَاغْفِرْ لَنَا وَارْحَمْنَا ۚ أَنتَ مَوْلَانَا فَانصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ ﴿٢٨٦﴾

శక్తికి మించినవి కావు. కాని మనస్సులో పుట్టే ఆలోచనలపై మాకు అదుపులేదు కదా! అయినా అల్లాహుతా'ఆలా వాటి లెక్క తీసుకుంటానని అంటున్నాడు కదా!" అప్పుడు దైవప్రవక్త ('స'అస) ఇలా సెలవిచ్చారు: "మీరిప్పుడు కేవలం విన్నాము మరియు విధేయుల మయ్యాము." అని మాత్రమే అనండి. అప్పుడు అల్లాహ్ (సు.తా.) ఈ ఆయత్ అవతరింపజేశాడు: "అల్లాహ్ ఏ ప్రాణిపైననూ దానిశక్తికి మించిన భారంవేయడు." (ఇబ్నె కసీ'ర్, ఫ'త్హ్ అల్ ఖదీర్). దీనిని గురించి ఇంకా ఈ 'హదీస్' కూడా ఉంది: "అల్లాహుతా'ఆలా నా ఉమ్మత్ వారి మనస్సులలో వచ్చిన విషయాలను క్షమిస్తాడు. కాని నాలుకతో పలికిన దానిని మరియు అమలుపరచిన దానిని లెక్కలోకి తీసుకుంటాడు." (బు'ఖారీ, ముస్లిం).
ఇమామ్ ఇబ్నె జరీర్ 'తబరీ (ర'హ్మ) ఈ విధంగా అన్నారు: "అల్లాహ్ (సు.తా.) లెక్క పెట్టిన ప్రతి దానికి శిక్షించనవసరంలేదు. ఆయన తానుకోరిన వారిని క్షమిస్తాడు కూడాను."

223. ఈ చివరి రెండు ఆయత్‌లు ఎంతో ఘనత గలవి. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ఎవరైనా రాత్రి ఈ రెండు ఆయత్‌లను చదివితే చాలు. ('స. బు'ఖారీ, పుస్తకం-**5**, 'హదీస్' నం. **345**). అంటే అల్లాహ్ (సు.తా.) అతనిని రక్షిస్తాడు. మరొక 'హదీస్'లో మేరాజ్ రాత్రిలో దైవప్రవక్త ('స'అస)కు దొరికిన మూడు విషయాలలో ఒకటి, ఈ రెండు ఆయతులు. ('స.ముస్లిం).

***

మరియు మమ్మల్ని కరుణించు. నీవే మా సంరక్షకుడవు, కావున సత్యతిరస్కారులకు విరుద్ధంగా మాకు విజయము (సహాయము) నొసంగు."

*****

3. సూరహ్ ఆల 'ఇమ్రాన్

سُورَةُ آلِ عِمْرَانَ

ఆల 'ఇమ్రాన్: ఇమ్రాన్ పరివారం. ఈ విషయాలు (**33-35**) ఆయత్‌లలో ఉన్నాయి. ఇది మదీనాలో అవతరింపజేయబడిన రెండవ లేక మూడవ సూరహ్. ఇందులో **200** ఆయతులున్నాయి. దీని మొదటి **83** ఆయత్‌లలో నజ్రాన్ నుండి **9**వ హిజ్రీలో వచ్చిన క్రైస్తవ రాయబారులతో జరిగిన వాదోపవాదాల వివరాలున్నాయి. ఇందులో **2**వ హి. రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధం (**121-148**) మరియు **3**వ హి. షవ్వాల్ నెలలో జరిగిన ఉ'హుద్ యుద్ధం యొక్క విషయాలు (**149-180**), కూడా ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. అలిఫ్-లామ్-మీమ్.

الٓمّٓ ۝١

2. అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయన సజీవుడు (నిత్యుడు), విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.[1]

اللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَۙ الْحَیُّ الْقَیُّوْمُؕ ۝٢

3. ఆయన, సత్యమైన ఈ దివ్యగ్రంథాన్ని (ఓ ము'హమ్మద్!) నీపై అవతరింపజేశాడు. ఇది పూర్వం అవతరింపజేయబడిన గ్రంథాలలో నుండి (మిగిలివున్న సత్యాన్ని) ధృవపరుస్తోంది.[2] మరియు ఆయనే తౌరాత్‌ను మరియు ఇంజీలును[3] అవతరింపజేశాడు -

نَزَّلَ عَلَیْكَ الْكِتٰبَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَیْنَ یَدَیْهِ وَاَنْزَلَ التَّوْرٰىةَ وَالْاِنْجِیْلَ ۝٣

---

1. చూడండి, **2:255.**

2. చూడండి, **5:46, 48. 61:6.**

3. ఇక్కడ (ఖుర్ఆన్‌లో) పేర్కొనబడిన ఇంజీల్ మరియు తౌరాత్ గ్రంథాలు అంటే 'ఈసా ('అ.స.) మరియు మూసా ('అ.స.)లపై అవతరింపజేయబడిన దివ్యగ్రంథాలు అని అర్థం. ఆ అసలు దివ్యగ్రంథాలు ఇప్పుడు ప్రపంచంలో లేవు. ఇప్పుడు ప్రపంచంలో ఉన్న అత్యంత ప్రాచీన బైబిల్ గ్రంథాలు, గ్రీక్‌భాషలో ఉన్న బ్రిటిష్ మ్యూజియంలోని Codex Sinaiticus, Codex Alexandrinus మరియు రోమ్‌లోని వాటి కాన్ లైబ్రరీలో ఉన్న Codex Vaticanus. ఇవి 'ఈసా ('అ.స.) పైకి సజీవులుగా ఎత్తుకోబడిన దాదాపు నాలుగు వందల సంవత్సరాల తరువాత, గ్రీక్ భాషలో వ్రాయబడ్డాయి. మూసా మరియు 'ఈసా ('అలైహిమ్. స.)లపై అవతరింపజేయ బడిన తౌరాత్ మరియు ఇంజీల్ గ్రంథాల భాష గ్రీకు కాదు. వారి మతాచారులు / విద్వాంసులు, వాటిలో ఇంత వరకు, ఎన్నో సార్లు, ఎన్నో మార్పులు చేస్తూ వచ్చారు. ఈ రోజు వాడుకలో ఉన్న బైబిల్‌లలో, ఆ ప్రవక్తల కొన్ని ప్రవచనాలు మరియు అసలు దివ్య ఆవిష్కృతులైన కొన్ని అంశాలు - వారిమతాచారులు/విద్వాంసులువ్రాసినరూపంలో-ఉన్నాయి. కాబట్టి దివ్యఖుర్ఆన్ సూచించేది ఆ ప్రవకలపై అవతరింపజేయబడిన ప్రవచనాలను మాత్రమే కానీ ఈ రోజు వాడుకలో ఉన్నబైబిల్ (Revised) Authorized King James Versionను కాదు. చూడండి, 4:136, 5:47.

4. దీనికి ముందు ప్రజలకు సన్మార్గం చూపటానికి. మరియు (సత్యాసత్యాలను విశదీకరించటానికి) ఈ గీటురాయిని కూడా అవతరింపజేశాడు.[4] నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ ఆజ్ఞలను తిరస్కరిస్తారో వారికి కఠిన శిక్ష ఉంటుంది. మరియు అల్లాహ్ సర్వశక్తి మంతుడు, ప్రతీకారం తీర్చుకోగల వాడు.

مِن قَبۡلُ هُدٗى لِّلنَّاسِ وَأَنزَلَ ٱلۡفُرۡقَانَۗ إِنَّ
ٱلَّذِينَ كَفَرُواْ بِـَٔايَٰتِ ٱللَّهِ لَهُمۡ عَذَابٞ شَدِيدٞۗ
وَٱللَّهُ عَزِيزٞ ذُو ٱنتِقَامٍ ٤

5. నిశ్చయంగా, భూమిలో గానీ మరియు ఆకాశాలలో గానీ, అల్లాహ్‌కు గోప్యంగా ఉన్నది ఏదీలేదు.

إِنَّ ٱللَّهَ لَا يَخۡفَىٰ عَلَيۡهِ شَيۡءٞ فِي ٱلۡأَرۡضِ وَلَا فِي
ٱلسَّمَآءِ ٥

6. ఆయన తన ఇష్టానుసారంగా మిమ్మల్ని (మాతృ) గర్భాలలో తీర్చిదిద్దుతాడు.[5] ఆయన తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేడు. ఆయన సర్వశక్తిమంతుడు, మహావివేకవంతుడు.

هُوَ ٱلَّذِي يُصَوِّرُكُمۡ فِي ٱلۡأَرۡحَامِ كَيۡفَ يَشَآءُۚ
لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ٦

7. ఆయన(అల్లాహ్)యే నీపై (ఓ ము'హమ్మద్!) ఈ గ్రంథాన్ని (ఖుర్‌ఆన్‌ను) అవతరింపజేశాడు, ఇందులో కొన్ని స్పష్టమైన అర్థమిచ్చే ఆయతులు (ము'హ్కమాత్) ఉన్నాయి. అవి ఈ గ్రంథానికి మూలాలు. మరికొన్ని అస్పష్టమైనవి (ముతషాబిహాత్) ఉన్నాయి.[6] కావున తమ హృదయాలలో వక్రత ఉన్నవారు,

هُوَ ٱلَّذِيٓ أَنزَلَ عَلَيۡكَ ٱلۡكِتَٰبَ مِنۡهُ ءَايَٰتٞ
مُّحۡكَمَٰتٌ هُنَّ أُمُّ ٱلۡكِتَٰبِ وَأُخَرُ مُتَشَٰبِهَٰتٞۖ فَأَمَّا
ٱلَّذِينَ فِي قُلُوبِهِمۡ زَيۡغٞ فَيَتَّبِعُونَ مَا تَشَٰبَهَ
مِنۡهُ ٱبۡتِغَآءَ ٱلۡفِتۡنَةِ وَٱبۡتِغَآءَ تَأۡوِيلِهِۦۖ وَمَا
يَعۡلَمُ تَأۡوِيلَهُۥٓ إِلَّا ٱللَّهُۗ وَٱلرَّٰسِخُونَ فِي ٱلۡعِلۡمِ

---

4. చూడండి, **2:53**.

5. ము'సవ్విరు (అల్-ము'సవ్విరు-14): ***The Fashioner.*** రూపమిచ్చేవాడు. తాను కోరిన విధంగా తన సృష్టి రూపాన్ని తీర్చిదిద్దేవాడు. చూడండి, **59:24**. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

6. ము'హ్కమాతున్: అంటే,అల్లాహుతా'ఆలా ఆజ్ఞలను, ఆయన నిషేధించిన వాటిని, 'హలాల్ చేసిన వాటిని, కథలను మొదలైనవాటిని స్పష్టంగా తెలియజేసే ఆయతులు. ఈ ఆయతుల భావం స్పష్టంగా ఉంటుంది. ఇవి దివ్యగ్రంథ పునాదులు. వీటిని ఉమ్ముల్-కితాబ్ అని అంటారు. ఏ ఆయతుల అర్థంలో సంశయానికి తావుఉంటుందో వాటిని ముతషాబిహాతున్ అంటారు. ఏ విషయాలైతే మానవ ఇంద్రియాలకు అతీతంగా ఉన్నాయో వాటిని వివరించటానికి, వాటికి దగ్గరగా పోలికవున్న, గోచర విషయాలకు మానవభాషలో లభించే పదాలు ఉపయోగించబడిన ఆయతులు. ఉదా: స్వర్గం, నరకం మొదలైనవి. కావున మానవుడు ముతషాబిహాత్‌లను చదివేటప్పుడు వాటిని ము'హ్కమాత్‌ల వెలుగులో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి. ఎందుకంటే ఖుర్‌ఆన్ వాటిని ఉమ్ముల్ కితాబ్ - గ్రంథమూలాలు, అన్నది.

يَقُولُونَ آمَنَّا بِهِ كُلٌّ مِّنْ عِندِ رَبِّنَا ۗ وَمَا يَذَّكَّرُ
إِلَّا أُولُو الْأَلْبَابِ ٧

సంక్షోభాన్ని రేకెత్తించటానికి మరియు గూఢార్థాలను అపేక్షించి ఎల్లప్పుడూ అస్పష్టమైన వాటి వెంటపడతారు. వాటి అసలు అర్థం అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ తెలియదు. కానీ, పరిపక్వ జ్ఞానం గలవారు: "మేము దీనిని విశ్వసించాము, ప్రతి ఒక్కటీ మా ప్రభువువద్ద నుండి వచ్చినదే!" అని అంటారు. జ్ఞానవంతులు తప్ప ఇతరులు వీటిని గ్రహించలేరు.

رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِن
لَّدُنكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ٨

8. (వారు ఇలా అంటారు): "ఓ మా ప్రభూ! మాకు సన్మార్గం చూపిన తరువాత మా హృదయాలను వక్రమార్గం వైపునకు పోనివ్వకు. మరియు మాపై నీకారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వప్రదుడవు.[7]

رَبَّنَا إِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ فِيهِ ۚ إِنَّ
اللَّهَ لَا يُخْلِفُ الْمِيعَادَ ٩

9. "ఓ మా ప్రభూ! నిశ్చయంగా నీవే మానవులందరినీ, నిస్సందేహంగా రాబోయే, ఆ దినమున సమావేశపరచేవాడవు.[8] నిశ్చయంగా అల్లాహ్ తనవాగ్దానాన్ని భంగంచేయడు."

إِنَّ الَّذِينَ كَفَرُوا لَن تُغْنِيَ عَنْهُمْ أَمْوَالُهُمْ وَلَا
أَوْلَادُهُم مِّنَ اللَّهِ شَيْئًا ۖ وَأُولَٰئِكَ هُمْ وَقُودُ
النَّارِ ١٠

10. నిశ్చయంగా, సత్యతిరస్కారులైన వారికి వారి ధనంగానీ, వారి సంతానంగానీ, అల్లాహ్‌కు ప్రతికూలంగా ఏ మాత్రం పనికిరావు. మరియు ఇలాంటివారే నరకాగ్నికి ఇంధన మయ్యేవారు.

كَدَأْبِ آلِ فِرْعَوْنَ وَالَّذِينَ مِن قَبْلِهِمْ ۚ كَذَّبُوا
بِآيَاتِنَا فَأَخَذَهُمُ اللَّهُ بِذُنُوبِهِمْ ۗ وَاللَّهُ شَدِيدُ
الْعِقَابِ ١١

11. వారి ముగింపు ఫిర్'ఔను జాతి మరియు వారికి ముందున్న వారివలే ఉంటుంది. వారు మా సూచనలను (ఆజ్ఞలను) తిరస్కరించారు, కాబట్టి అల్లాహ్ వారి పాపాల ఫలితంగా, వారిని పట్టుకున్నాడు. మరియు అల్లాహ్ శిక్ష విధించటంలో చాలా కఠినుడు.

---

7. అల్-వహ్హాబ్(17): ***Bestower,*** సర్వప్రదుడు. సర్వవర ప్రదాత, పరమదాత, ఉదారంగా దానంచేసే వాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. ఇంకా చూడండి, **38:35, 38:9**.

8. జామి'ఉ (అల్-జామి'ఉ-**87**): ***The Gatherer,*** సమావేశపరచేవాడు. The collector of the created beings for the Day of Reckoning. ప్రోగుచేసేవాడు, కూడబెట్టేవాడు. పై రెండు అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు. ఇంకా చూడండి, **4:140, 77:38**.

قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْا سَتُغْلَبُوْنَ وَتُحْشَرُوْنَ اِلٰى جَهَنَّمَ ۭ وَبِئْسَ الْمِهَادُ ⑫

12. (ఓ ప్రవక్తా!) సత్యాన్ని తిరస్కరించిన వారితో అను: "మీరు త్వరలోనే లొంగదీయబడి నరకంలో జమచేయబడతారు. మరియు అది అతిచెడ్డ విరామస్థలము!"

قَدْ كَانَ لَكُمْ اٰيَةٌ فِيْ فِئَتَيْنِ الْتَقَتَا ۭ فِئَةٌ تُقَاتِلُ فِيْ سَبِيْلِ اللّٰهِ وَاُخْرٰى كَافِرَةٌ يَّرَوْنَهُمْ مِّثْلَيْهِمْ رَاْيَ الْعَيْنِ ۭ وَاللّٰهُ يُؤَيِّدُ بِنَصْرِهٖ مَنْ يَّشَاۗءُ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِي الْاَبْصَارِ ⑬

13. వాస్తవానికి (బద్ర్ యుద్ధరంగంలో) మార్కొనిన ఆ రెండు వర్గాలలో మీకు ఒక సూచన ఉంది. ఒక వర్గం అల్లాహ్ మార్గంలో పోరాడేది మరియు రెండవది సత్య తిరస్కారులది. వారు (విశ్వాసులు) వారిని (సత్యతిరస్కారులను) రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తమ కళ్ళారా చూశారు. మరియు అల్లాహ్ తాను కోరిన వారిని తన సహాయంతో (విజయంతో) బలపరుస్తాడు. నిశ్చయంగా, దూరదృష్టి గలవారికి ఇందులో ఒక గుణపాఠముంది.[9]

زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ النِّسَاۗءِ وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ الْمُقَنْطَرَةِ مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ الْمُسَوَّمَةِ وَالْاَنْعَامِ وَالْحَرْثِ ۭ ذٰلِكَ مَتَاعُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَاللّٰهُ عِنْدَهٗ حُسْنُ الْمَاٰبِ ⑭

14. స్త్రీలు, సంతానం మరియు కూర్చి పెట్టిన వెండి బంగారు రాసులు, మేలుజాతి గుఱ్ఱాలు, పశువులు, పొలాలు మొదలైన మనోహరమైన వస్తువుల ప్రేమ ప్రజలకు ఆకర్షణీయంగా చేయ బడింది.[10] ఇదంతా ఇహలోక జీవనభోగం. కానీ, అసలైన గమ్యస్థానం అల్లాహ్ వద్దనే ఉంది. (**1/2**)

قُلْ اَؤُنَبِّئُكُمْ بِخَيْرٍ مِّنْ ذٰلِكُمْ ۭ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ رَبِّهِمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَاَزْوَاجٌ مُّطَهَّرَةٌ وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ۭ وَاللّٰهُ بَصِيْرٌۢ بِالْعِبَادِ ۚ ⑮

15. * ఇలా చెప్పు: "ఏమీ? వాటి కంటే ఉత్తమమైన వాటిని నేను మీకు తెలుపనా? దైవభీతి గలవారికి, వారి ప్రభువు వద్ద స్వర్గ వనాలుంటాయి. వాటిక్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి, అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు మరియు వారికి అక్కడ పవిత్ర సహవాసులు (అ'జ్వాజ్) ఉంటారు మరియు వారికి అల్లాహ్ ప్రసన్నత లభిస్తుంది." మరియు

---

9. చూడండి, **8:44**. ఇది **2**వ హిజ్రీ శకంలో రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధ విషయం. ఆ యుద్ధంలో ముస్లింలు దాదాపు **313** మంది ఉన్నారు. మరియు మక్కా ముష్రికులు వేయి మంది ఉన్నారు. ఇది ముస్లింల మరియు ముష్రిక్ ఖురైషుల మధ్య జరిగిన మొదటి యుద్ధం. ఖురైషులు ఎంతో యుద్ధ సామగ్రి తీసుకొని వచ్చారు. ముస్లింలు పోరాటకు సిద్ధపడి రాకపోయినప్పటికీ, వారికి అల్లాహ్ (సు.తా.) సహాయం లభించి, గెలుపొందారు.

10. చూడండి, **18:7**.

అల్లాహ్ తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు.

16. ఎవరైతే: "ఓ మా ప్రభూ! మేము నిశ్చయంగా విశ్వసించాము, కావున మా తప్పులను క్షమించు మరియు నరకాగ్నినుండి మమ్మల్ని తప్పించు." అని పలుకుతారో!

ٱلَّذِينَ يَقُولُونَ رَبَّنَآ إِنَّنَآ ءَامَنَّا فَٱغْفِرْ لَنَا ذُنُوبَنَا وَقِنَا عَذَابَ ٱلنَّارِ ﴿١٦﴾

17. (అలాంటి వారే!) సహనశీలురు, సత్యవంతులు మరియు వినయవిధేయతలు గలవారు, దానపరులు మరియు వేకువజామున[11] తమ పాపాలకు క్షమాపణ వేడుకునేవారు.

ٱلصَّٰبِرِينَ وَٱلصَّٰدِقِينَ وَٱلْقَٰنِتِينَ وَٱلْمُنفِقِينَ وَٱلْمُسْتَغْفِرِينَ بِٱلْأَسْحَارِ ﴿١٧﴾

18. నిశ్చయంగా, ఆయన తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడని, అల్లాహ్, దేవదూతలు మరియు జ్ఞానవంతులు సాక్ష్యమిచ్చారు; ఆయనే న్యాయపరిరక్షకుడు.[12] ఆయన తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడు! ఆయన సర్వ శక్తిమంతుడు, మహావివేకవంతుడు.

شَهِدَ ٱللَّهُ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّا هُوَ وَٱلْمَلَٰٓئِكَةُ وَأُو۟لُوا۟ ٱلْعِلْمِ قَآئِمًۢا بِٱلْقِسْطِ ۚ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ﴿١٨﴾

19. నిశ్చయంగా, అల్లాహ్‌కు సమ్మతమైన ధర్మం కేవలం అల్లాహ్‌కు విధేయులవటం (ఇస్లాం) మాత్రమే.[13] కాని పూర్వ గ్రంథప్రజలు పరస్పర ఈర్ష్యతో, వారికి జ్ఞానం లభించిన తరువాతనే భేదాభిప్రాయాలకు లోనయ్యారు. మరియు ఎవరైతే అల్లాహ్ సూచనలను తిరస్కరిస్తారో! వారు నిశ్చయంగా, అల్లాహ్ లెక్కతీసు కోవటంలో అతి శీఘ్రుడు (అని తెలుసుకోవాలి).

إِنَّ ٱلدِّينَ عِندَ ٱللَّهِ ٱلْإِسْلَٰمُ ۗ وَمَا ٱخْتَلَفَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ إِلَّا مِنۢ بَعْدِ مَا جَآءَهُمُ ٱلْعِلْمُ بَغْيًۢا بَيْنَهُمْ ۗ وَمَن يَكْفُرْ بِـَٔايَٰتِ ٱللَّهِ فَإِنَّ ٱللَّهَ سَرِيعُ ٱلْحِسَابِ ﴿١٩﴾

20. (ఓ ప్రవక్తా!) వారు నీతో వివాదమాడితే ఇట్లను: "నేనూ మరియు నా అనుచరులు అల్లాహ్ ప్రీతి పొందటానికి ఆయనకు సంపూర్ణంగా విధేయులం (ముస్లిములం) అయ్యాము." మరియు గ్రంథ ప్రజలతో మరియు నిరక్ష్యరాస్యులతో (చదువురాని అరబ్బులతో): "ఏమీ? మీరు కూడా విధేయులయ్యారా?" అని అడుగు.

فَإِنْ حَآجُّوكَ فَقُلْ أَسْلَمْتُ وَجْهِىَ لِلَّهِ وَمَنِ ٱتَّبَعَنِ ۗ وَقُل لِّلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ وَٱلْأُمِّيِّۦنَ ءَأَسْلَمْتُمْ ۚ فَإِنْ أَسْلَمُوا۟ فَقَدِ ٱهْتَدَوا۟ ۖ وَّإِن تَوَلَّوْا۟ فَإِنَّمَا عَلَيْكَ ٱلْبَلَٰغُ ۗ وَٱللَّهُ بَصِيرٌۢ بِٱلْعِبَادِ ﴿٢٠﴾

---

11. చూడండి, **51:18**.

12. ఖాయిమన్ బిల్‌ఖిస్త్: Maintains His creation in justice. న్యాయ పరిరక్షకుడు, అల్-ముఖ్సి'త్ (**86**): (సేకరించబడిన పదం) ***The Equitable,*** నిష్పక్షపాతుడు. Justly. న్యాయవంతుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

13. చూడండి, **3:85** మరియు **7:158, 25:1**.

వారు విధేయులైతే సన్మార్గం పొందిన వారవుతారు. కాని ఒకవేళ వారు వెనుదిరిగితే, నీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే! మరియు అల్లాహ్ తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు.[14]

21. నిశ్చయంగా, అల్లాహ్ ఆదేశాలను (ఆయాత్‌లను) తిరస్కరించే వారికి మరియు ఆయన ప్రవక్తలను అన్యాయంగా చంపేవారికి మరియు న్యాయసమ్మతంగా వ్యవహరించమని బోధించే ప్రజలను చంపేవారికి, బాధాకరమైన శిక్ష ఉన్నదని తెలియజెయ్యి.

إِنَّ الَّذِينَ يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَيَقْتُلُونَ النَّبِيِّينَ بِغَيْرِ حَقٍّ وَيَقْتُلُونَ الَّذِينَ يَأْمُرُونَ بِالْقِسْطِ مِنَ النَّاسِ فَبَشِّرْهُمْ بِعَذَابٍ أَلِيمٍ ﴿٢١﴾

22. అలాంటివారి కర్మలు ఇహలోక మందును మరియు పరలోకమందును వృథా అవుతాయి. మరియు వారికి సహాయకులు ఎవ్వరూ ఉండరు.

أُولَٰئِكَ الَّذِينَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَمَا لَهُمْ مِنْ نَاصِرِينَ ﴿٢٢﴾

23. ఏమీ? గ్రంథంలోని కొంతభాగం పొందినవారి పరిస్థితి ఎలాఉందో నీవు గమనించ లేదా? వారి మధ్య తీర్పు చేయటానికి, అల్లాహ్ గ్రంథం వైపునకు రండి అని, వారిని ఆహ్వానించినపుడు, వారిలోని ఒక వర్గంవారు విముఖులై, వెనుదిరిగిపోతారు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِنَ الْكِتَابِ يُدْعَوْنَ إِلَىٰ كِتَابِ اللَّهِ لِيَحْكُمَ بَيْنَهُمْ ثُمَّ يَتَوَلَّىٰ فَرِيقٌ مِنْهُمْ وَهُمْ مُعْرِضُونَ ﴿٢٣﴾

24. వారు అలా చేయటానికి కారణం వారు: "నరకాగ్ని కొన్ని దినాలు మాత్రమే మమ్మల్ని తాకుతుంది." అని అనటం. మరియు వారు కల్పించుకున్న అపోహయే వారిని తమ ధర్మ విషయంలో మోసపుచ్చింది.[15]

ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لَنْ تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا مَعْدُودَاتٍ وَغَرَّهُمْ فِي دِينِهِمْ مَا كَانُوا يَفْتَرُونَ ﴿٢٤﴾

25. నిస్సందేహంగా, రాబోయే ఆ (పునరుత్థాన) దినమున, మేము వారిని సమావేశ పరిచినప్పుడు, వారిస్థితి ఎలాఉంటుందో (ఆలోచించారా?) మరియు ప్రతిజీవికి తానుచేసిన కర్మల ఫలితం పూర్తిగా నొసంగబడుతుంది. మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.

فَكَيْفَ إِذَا جَمَعْنَاهُمْ لِيَوْمٍ لَا رَيْبَ فِيهِ وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٥﴾

---

14. చూడండి, 2:96, 3:85.
15. చూడండి, 2:80.

قُلِ اللّٰهُمَّ مٰلِكَ الْمُلْكِ تُؤْتِی الْمُلْكَ مَنْ تَشَآءُ وَتَنْزِعُ الْمُلْكَ مِمَّنْ تَشَآءُ وَتُعِزُّ مَنْ تَشَآءُ وَتُذِلُّ مَنْ تَشَآءُ بِیَدِكَ الْخَیْرُ اِنَّكَ عَلٰی كُلِّ شَیْءٍ قَدِیْرٌ ﴿۲۶﴾

26. ఇలా అను: "ఓ అల్లాహ్, విశ్వ సామ్రాజ్యాధిపతి![16] నీవు ఇష్టపడిన వారికి రాజ్యాధికారాన్ని ప్రసాదిస్తావు మరియు నీవు కోరిన వారిని రాజ్యాధికారం నుండి తొలగిస్తావు మరియు నీవు ఇష్టపడిన వారికి గౌరవాన్ని (శక్తిని) ప్రసాదిస్తావు మరియు నీవు కోరిన వారిని పరాభవం పాలుచేస్తావు. నీ చేతిలోనే[17] మేలున్నది. నిశ్చయంగా, నీవు ప్రతిదీ చేయగల సమర్థుడవు.

تُوْلِجُ الَّیْلَ فِی النَّهَارِ وَتُوْلِجُ النَّهَارَ فِی الَّیْلِ وَتُخْرِجُ الْحَیَّ مِنَ الْمَیِّتِ وَتُخْرِجُ الْمَیِّتَ مِنَ الْحَیِّ وَتَرْزُقُ مَنْ تَشَآءُ بِغَیْرِ حِسَابٍ ﴿۲۷﴾

27. "నీవు రాత్రిని పగటిలోకి ప్రవేశింప జేస్తావు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింప జేస్తావు. మరియు నీవు సజీవులను నిర్జీవుల నుండి తీస్తావు మరియు నిర్జీవులను సజీవుల నుండి తీస్తావు. మరియు నీవు కోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తావు."

لَا یَتَّخِذِ الْمُؤْمِنُوْنَ الْكٰفِرِیْنَ اَوْلِیَآءَ مِنْ دُوْنِ الْمُؤْمِنِیْنَ وَمَنْ یَّفْعَلْ ذٰلِكَ فَلَیْسَ مِنَ اللّٰهِ فِیْ شَیْءٍ اِلَّآ اَنْ تَتَّقُوْا مِنْهُمْ تُقٰىةً وَیُحَذِّرُكُمُ اللّٰهُ نَفْسَهٗ وَاِلَی اللّٰهِ الْمَصِیْرُ ﴿۲۸﴾

28. విశ్వాసులు - తమ తోటి విశ్వాసులను విడిచి - సత్యతిరస్కారులను స్నేహితులుగా చేసుకోరాదు. అలా చేసే వారికి అల్లాహ్‌తో ఏ విధమైన సంబంధంలేదు. కాని, వారి దౌర్జన్యానికి భీతిపరులైతే తప్ప! అల్లాహ్ (ఆయనకే భీతిపరులై ఉండమని) మిమ్మల్ని స్వయంగా హెచ్చ రిస్తున్నాడు.[18] మరియు అల్లాహ్ వైపుకే మీ మరలింపు ఉంది.

---

16. మాలిక్ అల్-ముల్క్(84): ***The Sovereign*** of the Universe, విశ్వ సామ్రాట్టు, విశ్వసామ్రాజ్యాధిపతి. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, **20:114** వ్యాఖ్యానం-**63**.
17. చూడండి, **3:73**.
18. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**9**, 'హదీస్' నం. **500**. ఇంకా చూడండి, **2:257, 54:139**. అల్లాహ్ (సు.తా.) విశ్వాసుల ఆప్తస్నేహితుడు. ఈ ఆయత్ యొక్క ఉద్దేశం, వారితో స్నేహభావంతో కలిసి మెలసి ఉండగూడదని కాదు. ఎవరైతే మీతో మంచిగా ఉంటారో వారితో సహృదయంతో మెలుగుతూ వారితో ఇచ్చిపుచ్చుకోవడాలు, వ్యాపారాలు కూడా చేయవచ్చు.

قُلۡ اِنۡ تُخۡفُوۡا مَا فِىۡ صُدُوۡرِكُمۡ اَوۡ تُبۡدُوۡهُ يَعۡلَمۡهُ اللّٰهُ‌ؕ وَيَعۡلَمُ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الۡاَرۡضِ‌ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ﴿۲۹﴾

29. వారితో ఇలా అను: "మీరు మీ హృదయాలలో ఉన్నది దాచినా వెలిబుచ్చినా, అది అల్లాహ్‌కు తెలుస్తుంది. మరియు భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనకు తెలుసు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు."

يَوۡمَ تَجِدُ كُلُّ نَفۡسٍ مَّا عَمِلَتۡ مِنۡ خَيۡرٍ مُّحۡضَرًا ۖۚ وَّمَا عَمِلَتۡ مِنۡ سُوۡٓءٍ ۚۛ تَوَدُّ لَوۡ اَنَّ بَيۡنَهَا وَبَيۡنَهٗۤ اَمَدًا ۢ بَعِيۡدًا ‌ؕ وَيُحَذِّرُكُمُ اللّٰهُ نَفۡسَهٗ‌ ؕ وَاللّٰهُ رَءُوۡفٌ ۢ بِالۡعِبَادِ ﴿۳۰﴾

30. ఆ రోజు ప్రతి ప్రాణి తాను చేసిన మంచిని మరియు తాను చేసిన చెడును ప్రత్యక్షంగా చూసుకున్నప్పుడు, తనకుమరియు దానికి మధ్య దూరం ఉంటే, ఎంత బాగుండేదని ఆశిస్తుంది. మరియు అల్లాహ్ (తనకే భీతిపరులై ఉండమని) మిమ్మల్ని స్వయంగా హెచ్చరిస్తున్నాడు. మరియు అల్లాహ్ తనదాసుల ఎడల ఎంతో కనికరుడు.

قُلۡ اِنۡ كُنۡتُمۡ تُحِبُّوۡنَ اللّٰهَ فَاتَّبِعُوۡنِىۡ يُحۡبِبۡكُمُ اللّٰهُ وَيَغۡفِرۡ لَكُمۡ ذُنُوۡبَكُمۡ‌ؕ وَاللّٰهُ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿۳۱﴾

31. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "మీకు (నిజంగా) అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (అప్పుడు) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీపాపాలను క్షమిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

قُلۡ اَطِيۡعُوا اللّٰهَ وَالرَّسُوۡلَ‌ۚ فَاِنۡ تَوَلَّوۡا فَاِنَّ اللّٰهَ لَا يُحِبُّ الۡكٰفِرِيۡنَ ﴿۳۲﴾

32. (ఇంకా) ఇలా అను: "అల్లాహ్‌కు మరియు సందేశహరునికి విధేయులై ఉండండి." వారు కాదంటే! నిశ్చయంగా, అల్లాహ్ సత్య తిరస్కారులను ప్రేమించడు, (అని తెలుసుకోవాలి).[19] **(5/8)**

اِنَّ اللّٰهَ اصۡطَفٰۤى اٰدَمَ وَنُوۡحًا وَّاٰلَ اِبۡرٰهِيۡمَ وَاٰلَ عِمۡرٰنَ عَلَى الۡعٰلَمِيۡنَ ۙ ﴿۳۳﴾

33. * నిశ్చయంగా, అల్లాహ్ ఆదమ్‌ను, నూ'హ్‌ను, ఇబ్రాహీమ్ సంతతివారిని మరియు 'ఇమ్రాన్ సంతతివారిని, (ఆయా కాలపు) సర్వలోకాల (ప్రజలపై ప్రాధాన్యతనిచ్చి) ఎన్నుకున్నాడు.[20]

---

19. పై ఆయత్‌లో మరియు ఈ ఆయత్‌లో అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞాపాలనతో బాటు ము'హమ్మద్ ('స'అస)ను అనుసరించటం వల్లనే మోక్షం దొరుకుతుందని వ్యక్తపరచబడింది. దీనిని తిరస్కరించేవారిని అల్లాహుతా'ఆలా ఎన్నడూ ప్రేమించడు. చూడండి, **3:85**.

20. ప్రవక్తల సంతతిలో ఇద్దరు 'ఇమ్రాన్‌లు పేర్కొనబడ్డారు: **(1)** మూసా మరియు హారూన్ ('అలైహిమ్ స.)ల తండ్రి 'ఇమ్రాన్ మరియు **(2)** మర్యమ్ తండ్రి 'ఇమ్రాన్. ఇక్కడ పేర్కొనబడ్డ 'ఇమ్రాన్ గారు, మర్యమ్ ('అ.స.) తండ్రి అని, వ్యాఖ్యాతల అభిప్రాయం. (ఖు'ర్తుబీ, ఇబ్నె-కసీ'ర్).

ذُرِّيَّةً بَعْضُهَا مِنْ بَعْضٍ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٣٤﴾

34. వారంతా ఒకే పరంపరకు చెందిన వారు. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

إِذْ قَالَتِ امْرَأَتُ عِمْرَانَ رَبِّ إِنِّي نَذَرْتُ لَكَ مَا فِي بَطْنِي مُحَرَّرًا فَتَقَبَّلْ مِنِّي ۖ إِنَّكَ أَنْتَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٣٥﴾

35. 'ఇమ్రాన్ భార్య ప్రార్థించింది (జ్ఞాపకం చేసుకోండి): ''ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నేను నా గర్భమునందున్న శిశువును నీ సేవకు[21] అంకితం చేయటానికి మొక్కుకున్నాను, కావున నా నుండి దీనిని తప్పక స్వీకరించు. నిశ్చయంగా, నీవే సర్వం వినేవాడవు, సర్వజ్ఞుడవు.''

فَلَمَّا وَضَعَتْهَا قَالَتْ رَبِّ إِنِّي وَضَعْتُهَا أُنْثَىٰ وَاللَّهُ أَعْلَمُ بِمَا وَضَعَتْ وَلَيْسَ الذَّكَرُ كَالْأُنْثَىٰ ۖ وَإِنِّي سَمَّيْتُهَا مَرْيَمَ وَإِنِّي أُعِيذُهَا بِكَ وَذُرِّيَّتَهَا مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ ﴿٣٦﴾

36. తరువాత ఆమె ఆడ శిశువు(మర్యమ్)ను ప్రసవించినప్పుడు, ఆమె ఇలా విన్నవించుకున్నది: ''ఓ నా ప్రభూ! నేను ఆడశిశువును ప్రసవించాను'' - ఆమె ప్రసవించినదేమిటో అల్లాహ్‌కు బాగా తెలుసు మరియు బాలుడు బాలికవంటి వాడు కాడు - ''మరియు నేను ఈమెకు మర్యమ్ అని పేరు పెట్టాను.[22] మరియు నేను ఈమెను మరియు ఈమె సంతానాన్ని శపించబడిన (బహిష్కరించబడిన) షై'తాన్‌నుండి రక్షించ టానికి, నీ శరణు వేడుకుంటున్నాను!''[23]

فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ حَسَنٍ وَأَنْبَتَهَا نَبَاتًا حَسَنًا وَكَفَّلَهَا زَكَرِيَّا ۖ كُلَّمَا دَخَلَ عَلَيْهَا زَكَرِيَّا الْمِحْرَابَ وَجَدَ عِنْدَهَا رِزْقًا ۖ قَالَ يَا مَرْيَمُ أَنَّىٰ لَكِ هَٰذَا ۖ قَالَتْ هُوَ مِنْ عِنْدِ اللَّهِ ۖ إِنَّ اللَّهَ يَرْزُقُ مَنْ يَشَاءُ بِغَيْرِ حِسَابٍ ﴿٣٧﴾

37. ఆ తరువాత ఆ బాలికను, ఆమె ప్రభువు ఆదరంతో స్వీకరించి, ఆమెను ఒక మంచి స్త్రీగా పెంచాడు మరియు ఆమెను 'జకరియ్యా సంరక్షణలో ఉంచాడు.[24] 'జకరియ్యా ఆమె గదికి పోయినప్పుడల్లా, ఆమెవద్ద (ఏవో కొన్ని) భోజన

---

21. ము'హర్రరన్: అంటే నీ ఆలయసేవకు అంకితం చేస్తున్నాను అని అర్థం.

22. 'హాఫి'జ్ ఇబ్నె-ఖయ్యిమ్, ఎన్నో హదీసులను పరిశీలించి క్రొత్తగా పుట్టిన బిడ్డ పేరు మొదటిరోజు, లేక మూడవరోజు లేక ఏడవరోజు పెట్టటం మంచిదని అన్నారు.

23. క్రొత్తగా పుట్టిన ప్రతి బిడ్డను షై'తాన్ తాకుతాడు దానితో ఆ బిడ్డ ఏడుస్తోంది. కాని అల్లాహ్ (సు.తా.) ఈ షై'తాన్ తాకటం నుండి మర్యమ్ మరియు 'ఈసా('అ.స.)లను ఇద్దరినీ రక్షించాడు. ('స.బు'ఖారీ, కితాబ్ అత్-తఫ్సీర్; ముస్లిం, కితాబ్ అల్-ఫ'దాయిల్).

24. 'జకరియ్యా ('అ.స.) మర్యమ్ తల్లి సోదరి అయిన ఎలిసబెత్ భర్త. వారి తండ్రి పేరు హారూన్. కావున ఆమె (మర్యమ్)ను హారూన్ సోదరీ అని ఖుర్ఆన్(**19:28**)లో పేర్కొనబడింది. మర్యమ్ మరియు య'హ్యా ('అలైహిమ్ స.లు) ఇద్దరూ అక్కా, చెల్లెళ్ళ బిడ్డలు అని కొందరు వ్యాఖ్యాతలు అంటారు. చూడండి,**19:8** వ్యాఖ్యానం-**2**.
మర్యమ్ ('అ.స.) తండ్రి పేరు 'ఇమ్రాన్. మూసా మరియు హారూన్('అలైహిమ్ స.)ల తండ్రి పేరు కూడా 'ఇమ్రాన్ (Amran). హారూన్ ('అ.స.) సంతతిలో చాలామంది మతగురువులు (Priests) వచ్చారు. చూడండి,**19:28** వ్యాఖ్యానం-**7**.

పదార్థాలను చూసి, ఆమెను ఇలా అడిగేవాడు: "ఓ మర్యమ్, ఇది నీ వద్దకు ఎక్కడి నుండి వచ్చింది?" ఆమె ఇలా జవాబిచ్చేది: "ఇది అల్లాహ్ వద్దనుండి వచ్చింది." నిశ్చయంగా, అల్లాహ్ తానుకోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

هُنَالِكَ دَعَا زَكَرِيَّا رَبَّهُ ۚ قَالَ رَبِّ هَبْ لِي مِن
لَّدُنكَ ذُرِّيَّةً طَيِّبَةً ۖ إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ ﴿٣٨﴾

38. అప్పుడు 'జకరియ్యా తన ప్రభువును ప్రార్థించాడు. అతను ఇలా విన్నవించు కున్నాడు: "ఓ నా ప్రభూ! నీ కనికరంతో నాకు కూడా ఒక మంచి సంతానాన్ని ప్రసాదించు. నిశ్చయంగా నీవే ప్రార్థనలను వినేవాడవు."

فَنَادَتْهُ الْمَلَائِكَةُ وَهُوَ قَائِمٌ يُصَلِّي فِي الْمِحْرَابِ
أَنَّ اللَّهَ يُبَشِّرُكَ بِيَحْيَىٰ مُصَدِّقًا بِكَلِمَةٍ مِّنَ اللَّهِ
وَسَيِّدًا وَحَصُورًا وَنَبِيًّا مِّنَ الصَّالِحِينَ ﴿٣٩﴾

39. తరువాత అతను ('జకరియ్యా) తన గదిలో నిలబడి నమా'జ్ చేస్తున్నప్పుడు దేవదూతలు: "నిశ్చయంగా, అల్లాహ్ నీకు య'హ్యా యొక్క శుభవార్తను ఇస్తున్నాడు. అతను అల్లాహ్ వాక్కును ధృవపరుస్తాడు.[25] అతను మంచి నాయకుడు మరియు మనోనిగ్రహంగల ప్రవక్త అయి సద్వర్తనులలో చేరినవాడవుతాడు." అని వినిపించారు.

قَالَ رَبِّ أَنَّىٰ يَكُونُ لِي غُلَامٌ وَقَدْ بَلَغَنِيَ الْكِبَرُ
وَامْرَأَتِي عَاقِرٌ ۖ قَالَ كَذَٰلِكَ اللَّهُ يَفْعَلُ
مَا يَشَاءُ ﴿٤٠﴾

40. అతను ('జకరియ్యా) ఇలా అన్నాడు: "ఓ నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా కలుగుతాడు, నాకు ముసలితనం వచ్చింది మరియు నా భార్య నేమో గొడ్రాలు!" ఆయన అన్నాడు: "అలాగే జరుగు తుంది. అల్లాహ్ తాను కోరింది చేస్తాడు."[26]

قَالَ رَبِّ اجْعَل لِّي آيَةً ۖ قَالَ آيَتُكَ أَلَّا تُكَلِّمَ
النَّاسَ ثَلَاثَةَ أَيَّامٍ إِلَّا رَمْزًا ۗ وَاذْكُر رَّبَّكَ كَثِيرًا
وَسَبِّحْ بِالْعَشِيِّ وَالْإِبْكَارِ ﴿٤١﴾

41. అతను ('జకరియ్యా) ఇలా మనవి చేసుకున్నాడు: "ఓ నా ప్రభూ! నా కొరకు ఏదైనా సూచన నియమించు." ఆయన జవాబిచ్చాడు: "నీకు సూచన ఏమిటంటే, నీవు మూడురోజుల వరకు సైగలతో తప్ప ప్రజలతో మాట్లాడలేవు. నీవు

---

25. అల్లాహ్ (సు.తా.) వాక్కును ధృవపరుస్తాడు - అంటే 'ఈసా ('అ.స.)ను, ప్రవక్త అని మరియు అతనిపై ఇంజీల్ అవతరింపజేయబడిందని ధృవపరుస్తాడు అని అర్థం. య'హ్యా' అ.స. -(John), 'ఈసా ('అ. స.) కంటే పెద్దవారు. వీరిద్దరు ఒకరినొకరు బలపరచుకున్నారు.

26. య'హ్యా ('అ.స.), 'ఈసా ('అ.స.) కంటే పెద్దవారని ఈ ఆయత్ వల్ల స్పష్టమౌతోంది. 'ఈసా ('అ.స.) ప్రస్తావన ముందు వస్తుంది.

ఎక్కువగా నీ ప్రభువును స్మరించు. మరియు సాయంకాలమునందును మరియు ఉదయము నందును ఆయన పవిత్రతను కొనియాడు.''

وَإِذْ قَالَتِ الْمَلَٰٓئِكَةُ يَٰمَرْيَمُ إِنَّ اللَّهَ
اصْطَفَىٰكِ وَطَهَّرَكِ وَاصْطَفَىٰكِ عَلَىٰ نِسَآءِ
الْعَٰلَمِينَ ﴿٤٢﴾

42. మరియు దేవదూతలు: ''ఓ మర్యమ్! నిశ్చయంగా, అల్లాహ్ నిన్ను ఎన్నుకున్నాడు. మరియు నిన్ను పరిశుద్ధపరిచాడు మరియు (నీ కాలపు) సర్వలోకాలలోని స్త్రీలలో నిన్ను ఎన్నుకున్నాడు.'' అని అన్న విషయం (జ్ఞాపకం చేసుకోండి).

يَٰمَرْيَمُ اقْنُتِي لِرَبِّكِ وَاسْجُدِي وَارْكَعِي مَعَ
الرَّٰكِعِينَ ﴿٤٣﴾

43. (వారింకా ఇలా అన్నారు): ''ఓ మర్యమ్! నీవు నీ ప్రభువుకు విధేయురాలుగా ఉండు. (ఆయన సాన్నిధ్యంలో) సాష్టాంగం (సజ్దా) చెయ్యి. మరియు వంగే (రుకూ'ఉ చేసే)[27] వారితో కలిసి వంగు (రుకూ'ఉ చెయ్యి).''

ذَٰلِكَ مِنْ أَنۢبَآءِ الْغَيْبِ نُوحِيهِ إِلَيْكَ ۚ وَمَا كُنتَ
لَدَيْهِمْ إِذْ يُلْقُونَ أَقْلَٰمَهُمْ أَيُّهُمْ يَكْفُلُ مَرْيَمَ
وَمَا كُنتَ لَدَيْهِمْ إِذْ يَخْتَصِمُونَ ﴿٤٤﴾

44. (ఓ ప్రవక్తా!) ఇవన్నీ అగోచరమైన వార్తలు. వాటిని మేము నీకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా తెలుపుతున్నాము. మర్యమ్ సంరక్షకుడు ఎవరు కావాలని, వారు (ఆలయ సేవకులు) తమ కలములను విసిరినపుడు, నీవు వారిదగ్గర లేవు మరియు వారు వాదించుకున్నపుడు కూడా నీవు వారిదగ్గర లేవు.[28]

إِذْ قَالَتِ الْمَلَٰٓئِكَةُ يَٰمَرْيَمُ إِنَّ اللَّهَ يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِّنْهُ
اسْمُهُ الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ وَجِيهًا فِي
الدُّنْيَا وَالْأٓخِرَةِ وَمِنَ الْمُقَرَّبِينَ ﴿٤٥﴾

45. దేవదూతలు ఇలా అన్నది (జ్ఞాపకం చేసుకోండి): ''ఓ మర్యమ్! నిశ్చయంగా, అల్లాహ్! నీకు తనవాక్కును గురించి శుభవార్తను ఇస్తున్నాడు.[29] అతని పేరు: ''మసీ'హ్ 'ఈసా

---

27. చూడండి, **2:43** వ్యాఖ్యానం **36**.

28. ము'హమ్మద్('స'అస)కు అగోచరజ్ఞానం లేదు, అని ఈ ఆయత్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. ఏ ప్రవక్తకు కూడా అల్లాహ్ (సు.తా.) అన్ని విషయాల అగోచర జ్ఞానం ఇవ్వలేదు. అల్లాహుతా'ఆలా తెలపాలనుకున్నంత మట్టుకే వారికి తెలిపాడు.

29. ఈ ఆయత్‌లో కలిమతుల్లాహ్, అల్లాహ్ (సు.తా.) వాక్కు అని 'ఈసా ('అ.స.) సంబోధించబడ్డారు. అంటే అతను తండ్రి లేకుండా కేవలం అల్లాహుతా'ఆలా వాక్కు ద్వారా: ''అయిపో.'' అని అనగానే, (తన తల్లి -మర్యమ్ గర్భంలో) అయిపోయారు; ఏ విధంగానైతే ఆదమ్('అ.స.)ను అల్లాహ్ (సు.తా.) తల్లి - దండ్రి లేనిదే మరియు 'హవ్వాను తల్లి లేనిదే సృష్టించాడో! చూడండి, **3:59**.

ఇబ్నెమర్యమ్.' అతను ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ గౌరవనీయుడైన వాడై మరియు (అల్లాహ్) సామీప్యం పొందిన వారిలో ఒకడై ఉంటాడు.

وَيُكَلِّمُ النَّاسَ فِي الْمَهْدِ وَكَهْلًا وَمِنَ الصَّالِحِينَ ﴿٤٦﴾

46. "మరియు అతను ప్రజలతో ఉయ్యాలలో ఉండగానే మాట్లాడుతాడు మరియు పెద్ద వాడైన తరువాత కూడా (మాట్లాడుతాడు) మరియు సత్పురుషులలో ఒకడైఉంటాడు."[30]

قَالَتْ رَبِّ أَنَّىٰ يَكُونُ لِي وَلَدٌ وَلَمْ يَمْسَسْنِي بَشَرٌ ۖ قَالَ كَذَٰلِكِ اللَّهُ يَخْلُقُ مَا يَشَاءُ ۚ إِذَا قَضَىٰ أَمْرًا فَإِنَّمَا يَقُولُ لَهُ كُن فَيَكُونُ ﴿٤٧﴾

47. ఆమె (మర్యమ్) ఇలా అన్నది: "ఓ నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా కలుగుతాడు? ఏ పురుషుడు కూడా నన్ను ముట్టలేదే?" ఇలా సమాధానమిచ్చాడు: "అల్లాహ్ తాను కోరింది ఇదేవిధంగా సృష్టిస్తాడు. ఆయన ఒక పని చేయాలని నిర్ణయించినపుడు కేవలం దానిని: 'అయిపో!' అని అంటాడు, అంతే అది అయిపోతుంది."

وَيُعَلِّمُهُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَالتَّوْرَاةَ وَالْإِنجِيلَ ﴿٤٨﴾

48. మరియు ఆయన (అల్లాహ్) అతనికి గ్రంథాన్ని మరియు వివేకాన్ని మరియు తౌరాతును మరియు ఇంజీలును నేర్పుతాడు.

وَرَسُولًا إِلَىٰ بَنِي إِسْرَائِيلَ أَنِّي قَدْ جِئْتُكُم بِآيَةٍ مِّن رَّبِّكُمْ ۖ أَنِّي أَخْلُقُ لَكُم مِّنَ الطِّينِ كَهَيْئَةِ الطَّيْرِ فَأَنفُخُ فِيهِ فَيَكُونُ طَيْرًا بِإِذْنِ اللَّهِ ۖ وَأُبْرِئُ الْأَكْمَهَ وَالْأَبْرَصَ وَأُحْيِي الْمَوْتَىٰ بِإِذْنِ اللَّهِ ۖ وَأُنَبِّئُكُم بِمَا تَأْكُلُونَ وَمَا تَدَّخِرُونَ فِي بُيُوتِكُمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لَّكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٤٩﴾

49. మరియు అతనిని ఇస్రాయీ'ల్ సంతతి వారి వైపుకు సందేశహరునిగా పంపుతాడు. (అతను ఇలా అంటాడు): "నిశ్చయంగా, నేను మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు సూచన (ఆయత్) తీసుకొని వచ్చాను. నిశ్చయంగా, నేను మీ కొరకు మట్టితో పక్షి ఆకారంలో ఒక బొమ్మను తయారుచేసి దానిలో శ్వాసను ఊదుతాను! అప్పుడది అల్లాహ్ ఆజ్ఞతో పక్షి అవుతుంది. మరియు నేను అల్లాహ్ ఆజ్ఞతో పుట్టుగ్రుడ్డిని,[31] కుష్ఠురోగిని బాగుచేస్తాను మరియు మృతుణ్ణి బ్రతికిస్తాను. మరియు మీరు

---

30. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 645.

31. ఇక్కడ "అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో" అని రెండుసార్లు పలకడంతో, 'ఈసా ('అ.స.) తనకు స్వయంగా ఏ విధమైన దివ్యశక్తులు లేవనీ మరియు అతను ఏది చేసినా అల్లాహుతా'ఆలా ఆజ్ఞతో మాత్రమే చేశారనీ, స్పష్టమవుతోంది.

తినేది, ఇండ్లలో కూడబెట్టేది మీకు తెలుపుతాను. మీరు విశ్వాసులే అయితే! నిశ్చయంగా, ఇందులో మీకు ఒక గొప్ప సూచన (ఆయత్) ఉంది.

وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَلِاُحِلَّ لَكُمْ بَعْضَ الَّذِيْ حُرِّمَ عَلَيْكُمْ وَجِئْتُكُمْ بِاٰيَةٍ مِّنْ رَّبِّكُمْ فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿٥٠﴾

50. "మరియు నేను, ప్రస్తుతం తౌరాత్‌లో (మిగిలి ఉన్న సత్యాన్ని) ధృవపరచటానికి మరియు పూర్వం మీకు నిషేధింపబడిన ('హరామ్ చేయబడిన) కొన్ని వస్తువులను ధర్మ సమ్మతం (హలాల్) చేయటానికి (వచ్చాను).[32] మరియు నేను మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు అద్భుత సూచనలు (ఆయాత్) తీసుకొని వచ్చాను, కావున మీరు అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి!

اِنَّ اللّٰهَ رَبِّيْ وَرَبُّكُمْ فَاعْبُدُوْهُ ؕ هٰذَا صِرَاطٌ مُّسْتَقِيْمٌ ﴿٥١﴾

51. "నిశ్చయంగా, అల్లాహ్ నా ప్రభువు మరియు మీ ప్రభువు కూడాను, కావున మీరు ఆయననే ఆరాధించండి. ఇదే ఋజుమార్గము." **(3/4)**

فَلَمَّآ اَحَسَّ عِيْسٰى مِنْهُمُ الْكُفْرَ قَالَ مَنْ اَنْصَارِيْٓ اِلَى اللّٰهِ ؕ قَالَ الْحَوَارِيُّوْنَ نَحْنُ اَنْصَارُ اللّٰهِ ۚ اٰمَنَّا بِاللّٰهِ ۚ وَاشْهَدْ بِاَنَّا مُسْلِمُوْنَ ﴿٥٢﴾

52. * 'ఈసా వారిలో సత్యతిరస్కారాన్ని కనుగొని ఇలా ప్రశ్నించాడు: "అల్లాహ్ మార్గంలో నాకు సహాయకులుగా ఎవరు ఉంటారు?" (అప్పుడతని) శిష్యులు[33] ఇలా జవాబిచ్చారు: "మేము నీకు అల్లాహ్ మార్గంలో సహాయకులముగా ఉంటాము. మేము అల్లాహ్‌ను విశ్వసించాము మరియు మేము అల్లాహ్‌కు విధేయులము (ముస్లింలము) అయ్యామని, నీవు మాకు సాక్షిగా ఉండు.

رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنْزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُوْلَ فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿٥٣﴾

53. "ఓ మా ప్రభూ! నీవు అవతరింపజేసిన సందేశాన్ని మేము విశ్వసించాము మరియు మేము ఈ సందేశహరుణ్ణి అనుసరించాము. కావున మమ్మల్ని సాక్షులలో వ్రాసుకో!"

---

32. ఇవి అల్లాహ్ (సు.తా.) శిక్షగా ఇస్రాయీ'లు సంతతి వారికి 'హరామ్ చేసినవి కావచ్చు. లేక వారి మతగురువులు 'హరామ్ చేసినవి కావచ్చు.

33. 'హవారియ్యూన్: 'హవారి యొక్క బహువచనం. అంటే సహాయకులు అని అర్థం. ('స. బు'ఖారీ).

وَمَكَرُوْا وَمَكَرَ اللّٰهُ ۭ وَاللّٰهُ خَيْرُ الْمٰكِرِيْنَ ۝

54. మరియు వారు (ఇస్రాయీ'ల్ సంతతిలోని అవిశ్వాసులు, ఈసాకు విరుద్ధంగా) కుట్రలు చేశారు. మరియు అల్లాహ్ (వారి కుట్రలకు విరుద్ధంగా) పన్నాగాలు పన్నాడు. ఎత్తులు వేయటంలో అల్లాహ్ అత్యుత్తముడు!

اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسٰٓى اِنِّىْ مُتَوَفِّيْكَ وَرَافِعُكَ اِلَىَّ وَمُطَهِّرُكَ مِنَ الَّذِيْنَ كَفَرُوْا وَجَاعِلُ الَّذِيْنَ اتَّبَعُوْكَ فَوْقَ الَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۚ ثُمَّ اِلَىَّ مَرْجِعُكُمْ فَاَحْكُمُ بَيْنَكُمْ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ۝

55. (జ్ఞాపకం చేసుకోండి) అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు: "ఓ 'ఈసా! నేను నిన్ను తీసు కుంటాను మరియు నిన్ను నావైపునకు ఎత్తుకుంటాను మరియు సత్యతిరస్కారుల నుండి నిన్ను శుద్ధపరుస్తాను మరియు నిన్ను అనుసరించిన వారిని, పునరుత్థానదినం వరకు సత్యతిరస్కారులకు పైచేయిగా ఉండేటట్లు చేస్తాను.[34] చివరకు మీరంతా నా వద్దకే మరలి రావలసి ఉంది. అప్పుడు నేను మీ మధ్య తలెత్తిన విబేధాలను గురించి తీర్పుచేస్తాను.

فَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَاُعَذِّبُهُمْ عَذَابًا شَدِيْدًا فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ۡ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ۝

56. "ఇక సత్యతిరస్కారులకు ఇహ లోకంలో మరియు పరలోకంలోనూ కఠినమైన శిక్ష విధిస్తాను. మరియు వారికి సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు."

وَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَهُمْ ۭ وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ۝

57. మరియు విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి (అల్లాహ్) పరిపూర్ణ ప్రతిఫలం ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులు అంటే ఇష్టపడడు.

ذٰلِكَ نَتْلُوْهُ عَلَيْكَ مِنَ الْاٰيٰتِ وَالذِّكْرِ الْحَكِيْمِ ۝

58. (ఓ ము'హమ్మద్!) మేము నీకు ఈ సూచనలను (ఆయాత్‌లను) వినిపిస్తున్నాము. మరియు ఇవి వివేకంతో నిండిన ఉపదేశాలు.

اِنَّ مَثَلَ عِيْسٰى عِنْدَ اللّٰهِ كَمَثَلِ اٰدَمَ ۭ خَلَقَهٗ مِنْ تُرَابٍ ثُمَّ قَالَ لَهٗ كُنْ فَيَكُوْنُ ۝

59. నిశ్చయంగా, అల్లాహ్ దృష్టిలో 'ఈసా ఉపమానం, ఆదమ్ ఉపమానం, వంటిదే. ఆయన (ఆదమ్‌ను) మట్టితో సృజించి: "అయిపో!" అని అన్నాడు. అంతే అతను అయిపోయాడు.[35]

---

34. చూడండి, **4:159** మరియు 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**4**, 'హదీస్' నం. **657** మరియు 'స'హీ'హ బు'ఖారీ, పుస్తకం-**4**, అధ్యాయం **21**.

35. ఆదం ('అ.స.) మట్టితో సృష్టించబడ్డారు. చూడండి, **18:37, 22:5, 30:20, 35:11, 40:67**.

60. ఈ సత్యం నీ ప్రభువు తరఫునుండి వచ్చింది, కావున నీవు శంకించేవారిలో చేరిన వాడవు కావద్దు.

الْحَقُّ مِن رَّبِّكَ فَلَا تَكُن مِّنَ الْمُمْتَرِينَ ٦٠

61. ఈ జ్ఞానం నీకు అందిన తర్వాత కూడా ఎవడైనా నీతో అతనిని ('ఈసాను) గురించి వివాదానికి దిగితే ఇలా అను: "రండి! మేము మరియు మీరు కలిసి, మా కుమారులను మరియు మీ కుమారులను, మా స్త్రీలను మరియు మీ స్త్రీలను పిలుచుకొని, అందరమూ కలిసి: 'అసత్యం పలికే వారిపై అల్లాహ్ శాపం (బహిష్కారం) పడుగాక!' అని హృదయ పూర్వకంగా ప్రార్థిద్దాము."[36]

فَمَنْ حَاجَّكَ فِيهِ مِن بَعْدِ مَا جَاءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ
تَعَالَوْا نَدْعُ أَبْنَاءَنَا وَأَبْنَاءَكُمْ وَنِسَاءَنَا
وَنِسَاءَكُمْ وَأَنفُسَنَا وَأَنفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ
فَنَجْعَل لَّعْنَتَ اللَّهِ عَلَى الْكَاذِبِينَ ٦١

62. నిశ్చయంగా, ఇదే ('ఈసాను గురించిన) సత్యగాథ. మరియు అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యనీయుడు లేడు. మరియు నిశ్చయంగా అల్లాహ్‌మాత్రమే సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

إِنَّ هَٰذَا لَهُوَ الْقَصَصُ الْحَقُّ ۚ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا
اللَّهُ ۚ وَإِنَّ اللَّهَ لَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ٦٢

63. ఒకవేళ వారు వెనుదిరిగితే! నిశ్చయంగా, అల్లాహ్‌కు కల్లోలం రేకెత్తించే వారిగురించి బాగా తెలుసు.

فَإِن تَوَلَّوْا فَإِنَّ اللَّهَ عَلِيمٌ بِالْمُفْسِدِينَ ٦٣

64. ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మాకూ మరియు మీకూ మధ్య ఉమ్మడిగా ఉన్న ధర్మవిషయం (ఉత్తరువు) వైపునకు రండి, అది ఏమిటంటే: మనం అల్లాహ్ తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు, ఆయనకు భాగస్వాములను ఎవ్వరినీ నిలబెట్టరాదు మరియు అల్లాహ్ తప్ప,

قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ
بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللَّهَ وَلَا نُشْرِكَ بِهِ
شَيْئًا وَلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا أَرْبَابًا مِّن دُونِ
اللَّهِ ۚ فَإِن تَوَلَّوْا فَقُولُوا اشْهَدُوا بِأَنَّا مُسْلِمُونَ ٦٤

---

36. ఇది 9వ హిజ్రీ విషయం. నజ్రాన్ నుండి క్రైస్తవ బృందం ఒకటి దైవప్రవక్త ('స'అస)తో కలవటానికి మదీనాకు వస్తుంది. వారికి 'ఈసా ('అ.స.) గురించి ఉన్న మూఢ విశ్వాసాలను గురించి వాదవివాదాలు జరిగిన తరువాత, దైవప్రవక్త ('స'అస) శపథం (ముబాహలహ్) కొరకు సిద్ధపడ్డారు. ముబాహలహ్ అంటే, తమ తమ కుమారులను మరియు స్త్రీలను ఒకచోట చేర్చి: "ఎవరు అసత్యం పలుకుతున్నారో వారు అల్లాహ్ (సు.తా.) శాపానికి పాత్రులై నశించిపోవు గాక!" అని అల్లాహుతా'ఆలా పేరుతో శపథం చేయటం. శపథం చేయటానికి భయపడి, ఆ క్రైస్తవ నాయకులు జి'జ్‌యా ఇవ్వటానికి అంగీకరిస్తారు.

మనవారిలో నుండి ఎవ్వరినీ ప్రభువులుగా చేసుకోరాదు.''[37] వారు (సమ్మతించక) తిరిగి పోతే: ''మేము నిశ్చయంగా అల్లాహ్‌కు విధేయులము (ముస్లింలము), దీనికి మీరు సాక్షులుగా ఉండండి.'' అని పలుకు.[38]

يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ لِمَ تُحَآجُّونَ فِيٓ إِبۡرَٰهِيمَ وَمَآ أُنزِلَتِ ٱلتَّوۡرَىٰةُ وَٱلۡإِنجِيلُ إِلَّا مِنۢ بَعۡدِهِۦٓۚ أَفَلَا تَعۡقِلُونَ ٦٥

65. ఓ గ్రంథప్రజలారా! ఇబ్రాహీమ్ (ధర్మాన్ని) గురించి మీరు ఎందుకు వాదులాడుతున్నారు? తౌరాతు మరియు ఇంజీల్‌లు అతని తరువాతనే అవతరించాయి కదా! ఇది మీరు అర్థం చేసుకోలేరా?

هَٰٓأَنتُمۡ هَٰٓؤُلَآءِ حَٰجَجۡتُمۡ فِيمَا لَكُم بِهِۦ عِلۡمٞ فَلِمَ تُحَآجُّونَ فِيمَا لَيۡسَ لَكُم بِهِۦ عِلۡمٞۚ وَٱللَّهُ يَعۡلَمُ وَأَنتُمۡ لَا تَعۡلَمُونَ ٦٦

66. అవును, మీరే వారు! తెలిసివున్న విషయాలను గురించి వాదులాడినవారు. అయితే మీకేమీ తెలియని విషయాలను గురించి ఎందుకు వాదులాడుతున్నారు? మరియు అల్లాహ్ కు అంతాతెలుసు, కానీ మీకు ఏమీతెలియదు.

مَا كَانَ إِبۡرَٰهِيمُ يَهُودِيّٗا وَلَا نَصۡرَانِيّٗا وَلَٰكِن كَانَ حَنِيفٗا مُّسۡلِمٗا وَمَا كَانَ مِنَ ٱلۡمُشۡرِكِينَ ٦٧

67. ఇబ్రాహీమ్ యూదుడూ కాడు మరియు క్రైస్తవుడూ కాడు! కాని అతను ఏకదైవ సిద్ధాంతంపై ఉన్నవాడు ('హనీఫ్), అల్లాహ్‌కు విధేయుడు (ముస్లిం) మరియు అతడు ఏ మాత్రం (అల్లాహ్‌కు) సాటి కల్పించేవాడు (ముష్రిక్) కాడు.[39]

إِنَّ أَوۡلَى ٱلنَّاسِ بِإِبۡرَٰهِيمَ لَلَّذِينَ ٱتَّبَعُوهُ وَهَٰذَا ٱلنَّبِيُّ وَٱلَّذِينَ ءَامَنُواْۗ وَٱللَّهُ وَلِيُّ ٱلۡمُؤۡمِنِينَ ٦٨

68. నిశ్చయంగా, ఇబ్రాహీమ్‌తో దగ్గరి సంబంధం గలవారంటే, అతనిని అనుసరించే వారు మరియు ఈ ప్రవక్త (ము'హమ్మద్) మరియు (ఇతనిని) విశ్వసించిన వారు. మరియు అల్లాహ్‌యే విశ్వాసుల సంరక్షకుడు.[40]

---

37. యూదులు 'ఉ'జైర్ ('అ.స.)ను అల్లాహ్ (సు.తా.) కుమారుడని మరియు క్రైస్తవులు 'ఈసా ('అ.స.)ను అల్లాహుతా'ఆలా కుమారుడని అంటారు. ఇలాంటి వాదాలతో ప్రవక్తలను అల్లాహ్ (సు.తా.)కు భాగస్వాములుగా చేస్తున్నారు. చూడండి, **9:30-31**.

38. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**6**, 'హదీస్' నం. **75**.

39. చూడండి, **2:135**.

40. చూడండి, **16:123**.

69. గ్రంథ ప్రజలలోని ఒక వర్గం వారు, మిమ్మల్ని మార్గభ్రష్టులు చేయాలని కోరుతున్నారు. కాని వారు తమనుతాము తప్ప మరెవ్వరినీ మార్గభ్రష్టులు చేయటంలేదు, కాని వారది గ్రహించటం లేదు.

وَدَّتْ طَّآئِفَةٌ مِّنْ أَهْلِ الْكِتٰبِ لَوْ
يُضِلُّوْنَكُمْ ۗ وَمَا يُضِلُّوْنَ إِلَّآ أَنْفُسَهُمْ وَمَا
يَشْعُرُوْنَ ﴿٦٩﴾

70. "ఓ గ్రంథ ప్రజలారా! మీరు అల్లాహ్ సూచనలను (ఆయాత్‌లను) ఎందుకు తిరస్కరిస్తున్నారు? మరియు వాటికి మీరే సాక్షులుగా ఉన్నారు కదా!"

يٰٓأَهْلَ الْكِتٰبِ لِمَ تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ
وَأَنْتُمْ تَشْهَدُوْنَ ﴿٧٠﴾

71. "ఓ గ్రంథ ప్రజలారా! తెలిసిఉండి కూడా మీరు సత్యాన్ని అసత్యంతో ఎందుకు కప్పిపుచ్చుతున్నారు? మరియు మీకు తెలిసిఉండి కూడా సత్యాన్ని ఎందుకు దాస్తున్నారు?"[41]

يٰٓأَهْلَ الْكِتٰبِ لِمَ تَلْبِسُوْنَ الْحَقَّ بِالْبَاطِلِ
وَتَكْتُمُوْنَ الْحَقَّ وَأَنْتُمْ تَعْلَمُوْنَ ﴿٧١﴾

72. మరియు గ్రంథప్రజలలోని కొందరు (పరస్పరం ఇలా చెప్పుకుంటారు): "(ఈ ప్రవక్తను) విశ్వసించిన వారి(ముస్లింల)పై అవతరింపజేయబడిన దానిని ఉదయం విశ్వసించండి మరియు సాయంత్రం తిరస్కరించండి. (ఇలా చేస్తే) బహుశా, వారు కూడా (తమ విశ్వాసం నుండి) తిరిగిపోతారేమో!"

وَقَالَتْ طَّآئِفَةٌ مِّنْ أَهْلِ الْكِتٰبِ اٰمِنُوْا بِالَّذِيْٓ أُنْزِلَ
عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَجْهَ النَّهَارِ وَاكْفُرُوْٓا اٰخِرَهٗ
لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿٧٢﴾

73. మరియు (పరస్పరం ఇలా చెప్పుకుంటారు): "మీ ధర్మాన్ని అనుసరించేవారిని తప్ప మరెవ్వరినీ నమ్మకండి." (ఓ ప్రవక్తా!) నీవు వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ మార్గదర్శకత్వమే సరైనమార్గదర్శకత్వం." (వారు ఇంకా ఇలా అంటారు): "మీకు ఇవ్వబడినటువంటిది ఇంకెవరికైనా ఇవ్వబడుతుందని, లేక వారు మీ ప్రభువు సమక్షంలో మీతో వాదిస్తారని (నమ్మకండి)." వారితో అను: "నిశ్చయంగా, అనుగ్రహం అల్లాహ్ చేతిలోనే ఉంది; ఆయన దానిని తాను కోరినవారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు."[42]

وَلَا تُؤْمِنُوْٓا إِلَّا لِمَنْ تَبِعَ دِيْنَكُمْ ۗ قُلْ إِنَّ الْهُدٰى
هُدَى اللّٰهِ ۙ أَنْ يُّؤْتٰٓى أَحَدٌ مِّثْلَ مَآ أُوْتِيْتُمْ أَوْ
يُحَآجُّوْكُمْ عِنْدَ رَبِّكُمْ ۗ قُلْ إِنَّ الْفَضْلَ بِيَدِ اللّٰهِ ۚ
يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ۗ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿٧٣﴾

---

41. చూడండి, 2:42.

42. ఈ వాక్యపు తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: "ఆయన మీకు (ఒకప్పుడు) ఇచ్చినట్టి దానిని

يَّخۡتَصُّ بِرَحۡمَتِهِۦ مَن يَشَآءُۗ وَٱللَّهُ ذُو ٱلۡفَضۡلِ ٱلۡعَظِيمِ ۝٧٤

74. ఆయన తానుకోరిన వారిని తన కారుణ్యం కొరకు ప్రత్యేకించుకుంటాడు. మరియు అల్లాహ్ దాతృత్వంలో సర్వోత్తముడు. (7/8)

وَمِنۡ أَهۡلِ ٱلۡكِتَٰبِ مَنۡ إِن تَأۡمَنۡهُ بِقِنطَارٖ يُؤَدِّهِۦٓ إِلَيۡكَ وَمِنۡهُم مَّنۡ إِن تَأۡمَنۡهُ بِدِينَارٖ لَّا يُؤَدِّهِۦٓ إِلَيۡكَ إِلَّا مَا دُمۡتَ عَلَيۡهِ قَآئِمٗاۗ ذَٰلِكَ بِأَنَّهُمۡ قَالُواْ لَيۡسَ عَلَيۡنَا فِي ٱلۡأُمِّيِّـۧنَ سَبِيلٞ وَيَقُولُونَ عَلَى ٱللَّهِ ٱلۡكَذِبَ وَهُمۡ يَعۡلَمُونَ ۝٧٥

75. * మరియు గ్రంథప్రజలలో ఎలాంటి వాడున్నాడంటే: నీవు అతనికి ధనరాసులు ఇచ్చినా అతడు వాటిని నమ్మకంగా నీకు తిరిగి అప్పగిస్తాడు. మరొకడు వారిలో ఎలాంటి వాడంటే: నీవతన్ని నమ్మి ఒక్కదీనారు ఇచ్చినా అతడు దానిని - నీవతని వెంటబడితేనే కానీ - నీకు తిరిగి ఇవ్వడు. ఇలాంటి వారు ఏమంటారంటే: "నిరక్షరాస్యుల (యూదులు కానివారి) పట్ల ఎలా వ్యవహరించినా మాపై ఎలాంటి దోషంలేదు." మరియు వారు తెలిసిఉండి కూడా అల్లాహ్‌ను గురించి అబద్ధాలాడుతున్నారు.[43]

بَلَىٰۚ مَنۡ أَوۡفَىٰ بِعَهۡدِهِۦ وَٱتَّقَىٰ فَإِنَّ ٱللَّهَ يُحِبُّ ٱلۡمُتَّقِينَ ۝٧٦

76. వాస్తవానికి, ఎవడు తన ఒప్పందాన్ని పూర్తిచేసి దైవభీతి కలిగి ఉంటాడో; అలాంటి దైవ భీతి గలవారిని నిశ్చయంగా, అల్లాహ్ ప్రేమిస్తాడు.

إِنَّ ٱلَّذِينَ يَشۡتَرُونَ بِعَهۡدِ ٱللَّهِ وَأَيۡمَٰنِهِمۡ ثَمَنٗا قَلِيلًا أُوْلَٰٓئِكَ لَا خَلَٰقَ لَهُمۡ فِي ٱلۡأٓخِرَةِ وَلَا يُكَلِّمُهُمُ ٱللَّهُ وَلَا يَنظُرُ إِلَيۡهِمۡ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ وَلَا يُزَكِّيهِمۡ وَلَهُمۡ عَذَابٌ أَلِيمٞ ۝٧٧

77. నిశ్చయంగా, ఎవరైతే తాము అల్లాహ్‌తో చేసిన ఒప్పందాన్ని మరియు తమ ప్రమాణాలను స్వల్ప లాభాలకు అమ్ముకుంటారో, అలాంటి వారికి పరలోక జీవితంలో ఎలాంటి భాగం ఉండదు మరియు పునరుత్థాన దినమున అల్లాహ్ వారితో మాట్లాడడు మరియు వారివైపు కూడా చూడడు మరియు వారిని పరిశుద్ధులుగా చేయడు మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

(దివ్య జ్ఞానాన్ని) మరొకనికి కూడా ఇచ్చారని (భయపడుతున్నారా?) లేదా వారు మీ ప్రభువు సమక్షంలో మీతో వాదిస్తారని (భయపడుతున్నారా)?" వారితో అను: "నిశ్చయంగా, అనుగ్రహం అల్లాహ్ చేతిలోనే ఉంది; ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు."

43. ఉమ్మియ్యూన్: నిరక్షరాస్యులు, అవివేకులు. అంటే 'అరబ్బులు. "యూదులు కాని వారంతా నిరక్షరాస్యులు, అవివేకులు, కావున వారి పట్ల ఎలావ్యవహరించినా పాపం కాదు." అని యూదులు అంటారు. అల్లాహ్ (సు.తా.) వారి ఈ వాదాన్ని ఖండిస్తున్నాడు.

وَإِنَّ مِنْهُمْ لَفَرِيقًا يَلْوُونَ أَلْسِنَتَهُم بِالْكِتَٰبِ
لِتَحْسَبُوهُ مِنَ الْكِتَٰبِ وَمَا هُوَ مِنَ الْكِتَٰبِ
وَيَقُولُونَ هُوَ مِنْ عِندِ اللَّهِ وَمَا هُوَ مِنْ عِندِ
اللَّهِ وَيَقُولُونَ عَلَى اللَّهِ الْكَذِبَ وَهُمْ يَعْلَمُونَ ﴿٧٨﴾

78. మరియు మీరు అది గ్రంథంలోనిదని భావించాలని, వాస్తవానికి వారిలో కొందరు తమ నాలుకలను త్రిప్పి గ్రంథాన్ని చదువుతారు, కాని (నిజానికి) అది గ్రంథంలోనిది కాదు; మరియు వారు: "అది అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది." అని అంటారు, కాని అది (నిజానికి) అల్లాహ్‌దగ్గర నుండి వచ్చింది కాదు మరియు వారు తెలిసి కూడా అల్లాహ్‌పై అబద్ధాలు పలుకుతున్నారు.

مَا كَانَ لِبَشَرٍ أَن يُؤْتِيَهُ اللَّهُ الْكِتَٰبَ
وَالْحُكْمَ وَالنُّبُوَّةَ ثُمَّ يَقُولَ لِلنَّاسِ كُونُوا عِبَادًا
لِّي مِن دُونِ اللَّهِ وَلَٰكِن كُونُوا رَبَّٰنِيِّينَ بِمَا كُنتُمْ
تُعَلِّمُونَ الْكِتَٰبَ وَبِمَا كُنتُمْ تَدْرُسُونَ ﴿٧٩﴾

79. ఏ మానవునికైనా అల్లాహ్ అతనికి గ్రంథాన్ని, వివేకాన్ని మరియు ప్రవక్తపదవిని ప్రసాదించిన తర్వాత అతడు ప్రజలతో: "మీరు అల్లాహ్‌కు బదులుగా నన్ను ప్రార్థించండి." అని అనటం తగినది కాదు,[44] కాని వారితో: "మీరు ఇతరులకు బోధించే మరియు మీరు చదివే గ్రంథాల అనుసారంగా ధర్మవేత్తలు (రబ్బానియ్యూన్) కండి." అని అనటం (భావింపదగినది);

وَلَا يَأْمُرَكُمْ أَن تَتَّخِذُوا الْمَلَٰٓئِكَةَ
وَالنَّبِيِّينَ أَرْبَابًا ۗ أَيَأْمُرُكُم بِالْكُفْرِ بَعْدَ إِذْ
أَنتُم مُّسْلِمُونَ ﴿٨٠﴾

80. మరియు మీరు దేవదూతలనో, లేదా ప్రవక్తలనో ప్రభువులుగా చేసుకోండని అతను మిమ్మల్ని ఎన్నడూ ఆజ్ఞాపించడు. అయితే! అలాంటప్పుడు మీరు అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అయిన తరువాత మిమ్మల్ని సత్యతిరస్కారులుకమ్మని ఆదేశించగలడా?[45]

---

44. ఇక్కడ 'ఈసా('అ.స.)ను గురించి చెప్పబడింది.
45. సయ్యిద్‌నా 'ఉమర్ (ర'ది.'అ.) కథనం నేను దైవప్రవక్త('స'అస)ను, ఇలా అంటూ ఉండగా విన్నాను: "క్రైస్తవులు మర్యమ్ కుమారుడు 'ఈసా('అ.స.)ను పొగడినట్లు, మీరు నన్ను పొగడకండి. నేను కేవలం అల్లాహ్ (సు.తా.) దాసుణ్ణి, కావున నన్ను అల్లాహుతా'ఆలా దాసుడు మరియు ఆయన సందేశహరుడు." అని మాత్రమే అనండి. ('స.బు'ఖారీ, పుస్తకం-4, 'హ. నం. **654**).

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ النَّبِيِّينَ لَمَا آتَيْتُكُمْ
مِّن كِتَابٍ وَحِكْمَةٍ ثُمَّ جَاءَكُمْ رَسُولٌ مُّصَدِّقٌ
لِّمَا مَعَكُمْ لَتُؤْمِنُنَّ بِهِ وَلَتَنصُرُنَّهُ ۚ قَالَ
أَأَقْرَرْتُمْ وَأَخَذْتُمْ عَلَىٰ ذَٰلِكُمْ إِصْرِي ۖ قَالُوا أَقْرَرْنَا ۚ
قَالَ فَاشْهَدُوا وَأَنَا مَعَكُم مِّنَ الشَّاهِدِينَ ﴿٨١﴾

81. మరియు అల్లాహ్ ప్రవక్తల నుండి తీసుకున్న గట్టిప్రమాణాన్ని[46] (జ్ఞాపకం చేసుకోండి): "నేను మీకు ఒకగ్రంథాన్ని మరియు వివేకాన్ని ప్రసాదించిన తరువాత, ఒక సందేశ హరుడు (ము'హమ్మద్) వచ్చి (మీ గ్రంథాలలో నుండి మిగిలివున్న) సత్యాన్ని ధృవపరిస్తే, మీరు అతని (ధర్మాన్ని) విశ్వసించి, అతనికి సహాయం చేయవలసి ఉంటుంది." అని చెప్పి ఇలా ప్రశ్నించాడు: "ఏమి? మీరు దీనికి అంగీకరిస్తారా? మరియు నా ఈ ప్రమాణాన్ని స్వీకరిస్తారా?" వారన్నారు: "మేము అంగీకరిస్తాము." అప్పుడు ఆయన అన్నాడు: "అయితే, మీరు దీనికి సాక్షులుగా ఉండండి. మరియు నేను కూడా మీతో పాటు సాక్షిగా ఉంటాను.

فَمَن تَوَلَّىٰ بَعْدَ ذَٰلِكَ فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٨٢﴾

82. "ఇకపై ఎవరు తమ వాగ్దానం నుండి మరలుతారో, వారే దుష్టులు (ఫాసిఖూన్)."

أَفَغَيْرَ دِينِ اللَّهِ يَبْغُونَ وَلَهُ أَسْلَمَ مَن فِي
السَّمَاوَاتِ وَالْأَرْضِ طَوْعًا وَكَرْهًا وَإِلَيْهِ
يُرْجَعُونَ ﴿٨٣﴾

83. ఏమీ? వీరు అల్లాహ్ ధర్మంకాక వేరే ధర్మాన్ని అవలంబించగోరుతున్నారా? మరియు భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఇష్టం ఉన్నా, ఇష్టం లేకున్నా ఆయనకే విధేయులై (ముస్లింలై) ఉన్నాయి! మరియు ఆయన వైపునకే అందరూ మరలింపబడతారు.[47]

---

46. దీని అర్థమేమిటంటే, ప్రతి ప్రవక్త తన తరువాత వచ్చివ సందేశహరుణ్ణి అనుసరించాలి. ఒకవేళ వారిద్దరూ ఒకేసారి సజీవులై ఉన్నా సరే! ఉదాహరణకు యహ్యా ('అ.స.) తన తరువాత వచ్చిన 'ఈసా('అ.స.)ను అనుసరించారు. ప్రవక్తలు ప్రమాణం చేశారంటే వారిని అనుసరించే ప్రజలు కూడా తమ ప్రవక్తల ప్రమాణాన్ని శిరసావహించాలి.

47. చూడండి, **13:15**.

84. (ఓ ప్రవక్తా!) ఇలా అను: ''మేము అల్లాహ్‌ను విశ్వసించాము మరియు మాపై అవతరింపజేయబడిన దానిని మరియు ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్,ఇస్'హాఖ్,య'అఖూబ్‌లపైమరియు అతని సంతానంపై అవతరింప జేయబడిన వాటిని కూడా (విశ్వసించాము). ఇంకా మూసా, 'ఈసా మరియు ఇతర ప్రవక్తలపై వారి ప్రభువు తరఫు నుండి (అవతరింపజేయబడిన వాటిని కూడా విశ్వసించాము). మేము వారి మధ్య ఎలాంటి విచక్షణ చేయము. మరియు మేము ఆయనకే విధేయులమై (ముస్లింలమై) ఉన్నాము.''

قُلْ اٰمَنَّا بِاللّٰهِ وَمَآ اُنْزِلَ عَلَيْنَا وَمَآ اُنْزِلَ عَلٰٓى
اِبْرٰهِيْمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ
وَالْاَسْبَاطِ وَمَآ اُوْتِيَ مُوْسٰى وَعِيْسٰى وَالنَّبِيُّوْنَ مِنْ
رَّبِّهِمْ ۪ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ مِّنْهُمْ ۫ وَنَحْنُ لَهٗ
مُسْلِمُوْنَ ﴿٨٤﴾

85. మరియు ఎవడైనా అల్లాహ్‌కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంబించ గోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపడేవారిలో చేరుతాడు.[48]

وَمَنْ يَّبْتَغِ غَيْرَ الْاِسْلَامِ دِيْنًا فَلَنْ يُّقْبَلَ مِنْهُ ۚ وَهُوَ
فِى الْاٰخِرَةِ مِنَ الْخٰسِرِيْنَ ﴿٨٥﴾

86. అల్లాహ్ వారికి ఎలా సన్మార్గం చూపగలడు? ఏ జాతివారైతే, విశ్వాసం పొందిన తరువాత - మరియు నిశ్చయంగా, సందేశహరుడు సత్యవంతుడే, అని సాక్ష్యమిచ్చిన తరువాత మరియు వారి వద్దకు స్పష్టమైన సూచనలు వచ్చిన తరువాత కూడా - సత్యతిరస్కారం అవలంబించారో! మరియు అల్లాహ్ దుర్మార్గులైన వారికి సన్మార్గం చూపడు.

كَيْفَ يَهْدِى اللّٰهُ قَوْمًا كَفَرُوْا بَعْدَ اِيْمَانِهِمْ
وَشَهِدُوْٓا اَنَّ الرَّسُوْلَ حَقٌّ وَّجَآءَهُمُ الْبَيِّنٰتُ ۚ
وَاللّٰهُ لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿٨٦﴾

87. అలాంటి వారి శిక్ష: నిశ్చయంగా, అల్లాహ్ మరియు దేవదూతల మరియు సర్వమానవుల శాపం వారిపై పడటమే!

اُولٰٓئِكَ جَزَآؤُهُمْ اَنَّ عَلَيْهِمْ لَعْنَةَ اللّٰهِ وَالْمَلٰٓئِكَةِ
وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿٨٧﴾

88. అందు(నరకం)లో వారు శాశ్వతంగా ఉంటారు. వారి శిక్ష ఏమాత్రం తగ్గించబడదు మరియు వారికి వ్యవధికూడా ఇవ్వబడదు.

خٰلِدِيْنَ فِيْهَا ۚ لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ
يُنْظَرُوْنَ ﴿٨٨﴾

48. చూ. 'స.ముస్లిం, పుస్తకం-1, అధ్యాయం 240, 'స.బు'ఖారీ, పుస్తకం-1, 'హ.నం.47,50, 87.

إِلَّا الَّذِينَ تَابُوا مِنۢ بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٨٩﴾

89. కానీ, ఇక మీదట ఎవరైతే పశ్చాత్తాపపడి, తమ నడవడికను సరిదిద్దుకుంటారో! అలాంటి వారి యెడల నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.[49]

إِنَّ الَّذِينَ كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ ثُمَّ ازْدَادُوا كُفْرًا لَّن تُقْبَلَ تَوْبَتُهُمْ وَأُولَٰئِكَ هُمُ الضَّالُّونَ ﴿٩٠﴾

90. (అయితే) నిశ్చయంగా, విశ్వసించిన తరువాత ఎవరు సత్యతిరస్కార వైఖరిని అవలంబిస్తారో మరియు తమ సత్యతిరస్కార వైఖరిని పెంచుకుంటారో, వారి పశ్చాత్తాపం ఏ మాత్రం అంగీకరించబడదు మరియు అలాంటి వారే మార్గభ్రష్టులైన వారు.[50]

إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ فَلَن يُقْبَلَ مِنْ أَحَدِهِم مِّلْءُ الْأَرْضِ ذَهَبًا وَلَوِ افْتَدَىٰ بِهِ ۗ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٩١﴾

91. నిశ్చయంగా, ఎవరైతే సత్య తిరస్కారులై, ఆ సత్య తిరస్కార స్థితిలోనే మృతి చెందుతారో! వారు భూగోళమంత బంగారం పాప పరిహారంగా ఇవ్వదలచినా అది అంగీకరించబడదు. అలాంటి వారికి బాధా కరమైన శిక్ష ఉంటుంది. మరియు వారికి సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు.[51]

---

49. అన్సార్‌లలో నుండి ఒకడు ఇస్లాం స్వీకరించిన తరువాత 'ముర్తద్' అంటే ఇస్లాంను విడిచిపెట్టి, మళ్ళీ ముష్రిక్ అవుతాడు. కాని అతి త్వరలోనే అతనికి తన తప్పు అర్థమవుతుంది. అతడు ఇతరుల ద్వారా దైవప్రవక్త (సఅస) దగ్గరికి: "ఏమీ? నా పశ్చాత్తాపం అంగీకరించబడునా?" అనే విన్నపం పంపిస్తాడు. అప్పుడు ఈ ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి.

50. ఇక్కడి పశ్చాత్తాపం, మరణసమయం ఆసన్నమైనప్పుడు చేసే పశ్చాత్తాపం, అని అర్థం. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) తనదాసుల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తానని దివ్య ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు అన్నాడు. ఉదాహరణకు **42:25, 9:104**. కాని జీవితమంతా పాపాలు చేసి, మరణసమయం ఆసన్నమైనప్పుడు పశ్చాత్తాపపడితే వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించనని **4:18**లో వ్యక్తంచేశాడు.

51. చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకం-**8**, 'హదీస్' నం. **546**. ఇంకా చూడండి, **2:123, 14:31**.